జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 11 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 13 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్ర మాసము , ఫల్గుణం, తిథిఅష్టమి - 28:22:38 వరకు నక్షత్రంజ్యేష్ఠ - 22:00:58 వరకు కరణంబాలవ - 15:11:10 వరకు, కౌలవ - 28:22:38 వరకు పక్షంకృష్ణ యోగంవజ్ర - 09:10:56 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ విధానం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు జారీ**

న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) రిజర్వేషన్లలో 'క్రీమీలేయర్' విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు విచారణ

మిగతా12లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఊరట

**అరెస్టు నుంచి మినహాయిస్తూ సుప్రీం ఉత్తర్వులు**

హైదరాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు లభించింది. ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో..

# అసందర్భ యుద్ధం!?

## యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత

**వాణిజ్య సిలిండర్ సరఫరాకు అంతరాయం**

**దేశవ్యాప్తంగా ఆగిపోయిన గ్యాస్ సరఫరా..**

- ఢిల్లీ, ముంబై, బెంగళూరులో మరింత తీవ్రతరం
- తెలంగాణలోనూ బంద్ దిశగా హోటళ్లు
- సంక్షోభంలో మూతపడుతున్న హోటల్ ఇండస్ట్రీ



న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధ పరిణామాలను ప్రస్తుతం ప్రపంచం మొత్తం అనుభవిస్తోంది. దీని విస్తృత ప్రభావం ఇప్పటికే చాలా చోట్ల కనిపిస్తోంది. భారత్‌లో పెట్రోలియం, గ్యాస్ పరిస్థితి బాగానే ఉందని ప్రభుత్వం చెబుతోంది, కానీ వాణిజ్య సిలిండర్లు అందుబాటులో లేకపోవడం , గృహ సిలిండర్లపై తప్పనిసరి 25 రోజుల వారంటీ కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనిని సైడ్ ఎఫెక్ట్ లేదా పుకారు అని పిలిచినా, గ్యాస్ సిలిండర్ గిడ్డంగుల వెలుపల ఇప్పుడు ప్రజల పొడవైన క్యూలు కనిపిస్తు న్నాయి. రాజధాని బెంగళూరు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటోంది. నగరంలోని ఆహార పరిశ్రమతో పాటు, రోజూ బయట భోజనం చేసే వారు

మిగతా 2లో..

## గ్యాస్ కొరత వేళ ఎస్మా ప్రయోగించిన కేంద్రం

**కృత్రిమ కొరత సృష్టించకుండా నిబంధనలు**

**యుద్ధ ప్రభావం భారతీయులపై పడనీయవద్దు**

**కేంద్ర మంత్రులకు ప్రధాని కీలక సూచనలు**

**ఇంధన నిల్వల పరిస్థితిపై మంత్రులతో మోదీ భేటీ**

న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, దేశంలో సహజ వాయువు సరఫరాకు ఆటంకం కలగకుండా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

# త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

- పుతిన్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన ట్రంప్
- కీలక అంశాలపై చర్చించిన ట్రంప్, పుతిన్
- ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతోంది
- యుద్ధం ముగింపుపై ట్రంప్ విరుద్ధ ప్రకటన
- అమెరికా అన్నివిధాలా గెలించిందని వెల్లడి
- ఇరాన్ పెద్ద తప్పు చేసిందని ట్రంప్ వ్యాఖ్యలు



వాషింగ్టన్, మార్చి10(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడారు. వారిద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో కీలక అంశాలపై చర్చించారు. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు పుతిన్ కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. వాషింగ్టన్ చొరవతో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని దౌత్యమార్గాల ద్వారా పరిష్కరించుకోటంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్ యుద్ధం, వెనెజువెలా అంశాలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ చర్చలు యుద్ధ

మిగతా 12లో..

## పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

- లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్
- ఆస్తులు, ఆయుధ నిల్వపై వైమానిక దాడులు
- లెబనాన్‌లో పలువురిని హతమార్చిన ఐడీఎఫ్
- బాలిస్టిక్ క్షిపణిని కుల్చేసిన సౌదీ అరేబియా
- అమెరికాతో చర్చల ప్రసక్తే లేదన్న ఇరాన్
- ఇరాన్ ప్రజల చేతుల్లోనే రాజకీయ భవిష్యత్తు
- ఇరాన్ విముక్తి ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉంది
- ఇరాన్‌లో నిరంకుశ పాలన రాజ్యమేలుతుంది
- ఇరాన్‌పై ఇంకా మా యుద్ధం కొనసాగుతుంది
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు

12 లో



## మూడేళ్లలో పంచాయితీలకు
# శాశ్వత భవనాలు

**హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు**

**వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష**

హైదరాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉ పాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము.

మిగతా 12లో..

## అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరునూ తొలగించం

- జాబితాలో తప్పు లేకుండా చూడటమే లక్ష్యం
- రాజ్యాంగ నిబంధనలకు ప్రకారమే ఎస్ఐఆర్
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

న్యూఢిల్లీ,మార్చి10(ప్రజాజ్యోతి): బంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను హింస, బెదిరింపులకు తావు లేకుండా జరపడమే ఎన్నికల సంఘం బాధ్యత అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. బంగాల్‌లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ బృందం బంగాల్‌లో పర్యటించింది.

మిగతా 12లో..

## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

**శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సీఎం**



హైదరాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉ న్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.



# సంపాదకీయం

## యువ క్రికెటర్లకు ప్రేరణ

తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమిస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷-÷-గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా మూడోసారి ఈ కప్పును దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డుల పరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, 255 పరుగుఉల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ఢీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తాదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండగనింపింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పుడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు.

టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్-8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటుదేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

# అసందర్భ యుద్ధం!?

మొదటిపేజీ తరువాయి..

కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ నగరం అంతటా హోటళ్ళు రేపటి నుంచి మూసివేస్తున్నట్టు ప్రకటించింది. సిలిండర్లు ప్రస్తుతం స్టాక్‌లో ఉన్నందున కొన్ని హోటళు ళ ఈరోజు తెరిచి ఉన్నాయి. స్టాక్ అయిపోయిన తర్వాత, గ్యాస్ సరఫరా లేకపోవడం వల్ల హోటళ్ళు మూసివేస్తున్నారు. చాలా ప్రధాన హోటళ్లలో కొన్ని గంటల సరఫరా మాత్రమే మిగిలి ఉంది. రాబోయే మూడు రోజులు గ్యాస్ కొరత కొనసాగితే, ముంబైలోని 50% హోటళ్ళు మూతపడే అవకాశం ఉందని హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు. ముంబైలోని డోంగ్రి ప్రాంతంలోని అన్ని హోటళ్ళు మూసివేశారు. ఢిల్లీలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలోని గిడ్డంగిలో ఖాళీ వాణిజ్య సిలిండర్లు పడి ఉన్నాయి. గత రెండు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు. వాణిజ్య సిలిండర్లు ప్రస్తుతం రావని పై వారికి సమాచారం ఇచ్చామని ఇన్‌ఛార్జ్, మేనేజర్ చెబుతున్నారు. "డొమస్టిక్



బుకింగ్‌లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. హోటల్ యజమానులు వస్తున్నారు, కానీ వద్ద సిలిండర్లు లేవు. మేము ప్రతిరోజూ 60 నుంచి 70 వాణిజ్య సిలిండర్లను సరఫరా చేసేవాళ్ళం, కానీ గత రెండు రోజులుగా స్టాక్ లేదని మేనేజర్ చెబుతున్నారు. ఖాళీ వాణిజ్య సిలిండర్లు ఇక్కడ పడి ఉన్నాయి. నిండినవి రాకపోతే అవి ఇక్కడే ఖాళీగా పడి ఉంటాయి." గ్యాస్ కొరత లక్నోలో కూడా ఉంది. గ్యాస్ ఏజెన్సీల ముందు పెద్ద ఎత్తున జనం క్యూలు కడుతున్నారు, కానీ గ్యాస్ సరఫరాలు అందడం లేదు. కొత్త గ్యాస్ బుకింగ్‌లు ఇప్పుడు ఆగిపోయాయని ప్రజలు చెబుతున్నారు. కొంతమందికి ఒక నెల క్రితం గ్యాస్ బుకింగ్‌లు ఉన్నాయని, మరికొందరు రెండు నెలల క్రితం గ్యాస్ బుకింగ్‌లు చేశారని, ఇప్పుడు కొత్త గ్యాస్ బుకింగ్‌లు ణూజ నంబర్‌ను చూపించడం లేదని చెబుతున్నారు. చండీగఢ్‌లోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గిడ్డంగిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లు కనిపిస్తున్నాయి.

సిబ్బంది చెప్పిన వివరాలు చూస్తే, గత నాలుగు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు, దీని కారణంగా వస్తున్న సిలిండర్లను ఇక్కడ ఉంచున్నారు. ఉద్యోగి సోను ప్రకారం, హోటల్, రెస్టారెంట్ యజమానులు సిలిండర్ల గురించి అడుగుతున్నారు. కానీ మా దగ్గర సిలిండర్లు అందుబాటులో లేవు. అతని ప్రకారం, దేశీయ గ్యాస్ సరఫరా కూడా సగానికి తగ్గించారు.మధ్యప్రదేశ్‌లో కూడా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను నిషేధించారు. రాజధాని భోపాల్‌లోని హోటళ్ల యజమానులు వాటిని పొందలేకపోతున్నారు. నిన్న సాయంత్రం నుంచి, భోపాల్‌లోని రెస్టారెంట్లు, హోటళ్లు, దుకాణాలకు సామగ్రి అందలేదు. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటగదిపై, ముఖ్యంగా హోటల్ రంగంపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ వివాదం కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతినడంతో దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ కొరత మొదలైంది. దేశవ్యాప్తంగా హోటల్స్ మూతపడుతున్నాయి. నిత్యం కస్టమర్లతో కిటకిటలాడే హోటల్స్ తయారీని పరిమితం చేసుకుంటున్నాయి. గ్యాస్ లేకపోవడంతో వంటలు చేయలేక, హోటల్ యాజమాన్యాలు తమ కస్టమర్లకు కేవలం కుర్మా, సాంబార్ వంటి ముందే సిద్ధం చేసిన పదార్థాలను మాత్రమే వడ్డిస్తున్నాయి. నేటికి ఎలాగోలా సర్దుబాటు చేశాం కానీ, రేపటి నుంచి గ్యాస్ లేకపోతే హోటల్ నడపడం అసాధ్యం అని హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క హోటల్ పరిస్థితి మాత్రమే కాదు దేశవ్యాప్తంగా వందలాది హోటళ్లు ఇదే కారణంతో మూతపడే దిశగా వెళ్తున్నాయి. గల్ఫ్ దేశాల నుండి రావాల్సిన గ్యాస్ నిలిచిపోవడంతో బల్క్ సరఫరాపై ఆధారపడే కమర్షియల్ హోటల్ రంగం కుప్పకూలుతోంది. భారతదేశం తన ఎల్‌పీజీ అవసరాలలో దాదాపు 40 నుంచి 45 శాతం వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో సింహభాగం ఇరాన్, యూఏఈ, కతార్ వంటి దేశాల నుంచే వస్తుంది.

హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల వల్ల సరఫరా నిలిచిపోవడంతో, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కోటాపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. హోటల్ అసోసియేషన్లు వెల్లడిస్తున్న సమాచారం ప్రకారం, మెట్రో నగరాల్లోని చిన్న, మధ్యతరహా హోటళ్లు గ్యాస్ అందక సగానికి పైగా మెనూని తగ్గించేశాయి. మరికొన్ని చోట్ల కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సంక్షోభం కేవలం వంట గ్యాస్ కొరతకే పరిమితం కాకుండా, ధరల పెరుగుదలకు కూడా దారితీస్తోంది. అందుబాటులో ఉన్న కొద్దిపాటి గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌లో భారీ ధరలకు విక్రయిస్తుండటంతో హోటల్ నిర్వాహకులపై ఆర్థిక భారం పెరుగుతోంది. ఇది చివరకు సామాన్యుడి కంచంపై ప్రభావం చూపుతోంది. హోటళ్లలో టిఫిన్, భోజనాల ధరలు ఇప్పటికే 20% వరకు పెరిగాయి. యుద్ధం గనుక సుదీర్ఘకాలం కొనసాగితే, విమానయాన, రవాణా రంగాల తర్వాత అత్యంత దెబ్బతినేది హోటల్, క్యాటరింగ్ రంగమేనని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గ్యాస్ నిల్వలను సమకూర్చుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. చెన్నై నుంచి ఢిల్లీ వరకు ప్రతి వీధిలోని హోటల్ యజమాని ఇప్పుడు యుద్ధం ఎప్పుడు ఆగుతుందా అని ఆకాశం వైపు చూస్తున్నారు. గ్యాస్ సిలిండర్ రాక ఆగిపోతే, వేలమంది కార్మికుల ఉపాధి దెబ్బతినడమే కాకుండా, దేశీయ ఆహార రంగం సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరతపై డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి స్పందించారు. మన రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎల్పీజీ కొరత వచ్చే అవకాశం లేదని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఇబ్బందులు ఎదురవకుండా మాత్రమే కేంద్రం అప్రమత్తమైందని తెలిపారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. కాగా ఇప్పటికే వ్యాపార, హోటల్స్‌కు సిలిండర్లను నిలుపుదల చేస్తూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి.డిస్ట్రిబ్యూటర్ల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్ల సరఫరా దాదాపు ఆగిపోయింది. హాస్టళ్లకు, ఆస్పత్రులు లాంటి అత్యవసర విభాగాలకు ఎస్మా నుంచి మినహాయింపును ఇచ్చారు. గ్యాస్ సరఫరా విషయంలో కొన్ని విభాగాలకు పరిమితులు విధించారు. యుద్ధం కారణంగా సరిపడినంత గ్యాస్ సరఫరా లేకపోవడంపై ఉన్నత స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న గ్యాస్ ఏయే రంగాలకు సరఫరా చేయాలన్న దానిపై అధ్యయనం చేస్తున్నారు. కమిటీ సిఫారసుల మేరకు ఆయిల్ కంపెనీలు గ్యాస్ సరఫరాను కొనసాగించనున్నాయి. గృహ వినియోగదారులు గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని, అవకాశం ఉన్నంత వరకు ఇండక్షన్ స్టవ్ లాంటి వాటిని వాడుకోవాలని అధికారులు సూచించారు.

## గ్యాస్ కొరత వేళ ఎస్మా ప్రయోగించిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

ఇందులో భాగంగా ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్-ఎస్మాను అమలులోకి తెచ్చింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత సృష్టించకుండా ఈ నిర్ణయం తీసుకుంది. వీటి సరఫరాకు అంతరాయం కలగకుండా, పంపిణీ సమానంగా జరిగేలా తాజాగా పెట్రోలియం శాఖ ఎస్మా ప్రయోగించింది. గృహాలకు చేసే గ్యాస్ సరఫరా, వాహనాలకు జచీ+ సరఫరాను 100శాతం పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. సహజ వాయువు గ్రిడ్ ద్వారా అనుసంధానించిన తేయాకు పరిశ్రమలు, తయారీ, పారిశ్రామిక వినియోగదారులకు గత 6 నెలల సగటు సరఫరాలో 80శాతం అందేలా చూసుకోవాలని ఇందులో పేర్కొన్నారు. అటు పారిశ్రామిక, వాణిజ్య సహజ వాయువు వినియోగదారులకు గత 6 నెలల సరఫరాలో 80శాతం, ఎరువుల కర్మాగారాలకు గత 6 నెలల సగటు సరఫరాలో 70శాతం అందించాలని సూచించారు. ఉత్పత్తి, దిగుమతులు, నిల్వలు, కేటాయింపు, సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి అందించాలని ప్రతీ ఉత్పత్తిదారుడు, దిగుమతిదారుడు, రవాణాదారుడు, పంపిణీదారులను ఆదేశించింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక పరిస్థితులు భారత్‌పై ప్రభావం చూపకుండా ప్రభుత్వం ఎస్మా ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. భారత్‌లో సుమారు 33.8 కోట్ల మంది న్గా+ వినియోగదారులు ఉన్నారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినా లేదా సరఫరా తగ్గినా, దేశీయంగా ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్మా వల్ల గ్యాస్ సిలిండర్ల డెలివరీలో లేదా పెట్రోల్ బంకుల్లో ఇంధన లభ్యతలో ఎటువంటి జాప్యం ఉండదు. సరఫరా గొలుసు సజావుగా సాగడం వల్ల ధరలు అకస్మాత్తుగా పెరగకుండా అడ్డుకోవచ్చు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య



యుద్ధం కారణంగా తలెత్తే అనిశ్చితిని ఎదుర్కోవడానికి ఒక రక్షణ కవచం వంటిదని నిపుణులు చెబుతున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులకు మంగళవారం కీలక సూచనలు చేశారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు, సరఫరాలపై పడే ప్రభావం నుంచి భారతీయులకు రక్షణ కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర మంత్రులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులు చేసినప్పటి నుంచి పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతేకాదు భారతదేశంలో ఎల్‌పీజీ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తుల కొరత ఏర్పడవచ్చనే ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఎందుకంటే, భారతదేశం తన ముడిచమురు, సహజ వాయువు అవసరాల కోసం దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అందుకే పెరిగిన ధరల భారం సామాన్య ప్రజలపై పడకుండా ప్రధాని మోదీ తగు చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారని చెప్పాయి. మంగళవారం ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, చమురు శాకామంత్రి హర్దీప్ సింగ్ పూరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖామంత్రి పీయూశ్ గోయల్‌లతో భేటీ అయ్యారు. ప్రస్తుతం దేశంలోని ఇంధన నిల్వల పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. నిజానికి భారతదేశంలో తన ఇంధన అవసరాల కోసం పశ్చిమాసియా దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. అయితే, ప్రస్తుతం ఇతర దేశాల నుంచి కూడా చమురు దిగుమతులు చేసుకుంటోంది. ముఖ్యంగా అమెరికా, రష్యా, వెనెజువెలా, ఆస్ట్రేలియా సహా ఇతర ఓషియానిక్ దేశాల నుంచి ముడి చమురును సేకరిస్తోందని సమాచారం. మరోవైపు కేంద్ర ప్రభుత్వం, దేశంలో ఎల్‌పీజీ, సీఎన్‌జీ, పైప్‌డ్ వంట గ్యాస్ సరఫరాలకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా, సహజ వాయువు కేటాయింపుల క్రమాన్ని మార్చింది. గృహ అవసరాలకు, రవాణా రంగాలకు నిరంతరాయంగా సరఫరాలు చేసేందుకు వీలుగా ఎల్‌పీజీ ఉత్పత్తి, సీఎన్‌జీ, పైప్‌డ్ వంట గ్యాస్‌కు మిగిలిన అన్ని రంగాల కంటే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో మన దేశ గ్యాస్ సరఫరా 30 శాతం మేర తగ్గింది. ఈ నేపథ్యంలోనే చమురు మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించాల్సిందేనన్న జస్టిస్ నాగరత్న ధర్మాసనం సాక్ష్యాలు, ఆధారాలు ట్యాంపర్ చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తెలిపింది. సాక్షులను ప్రభావితం చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందని ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఎక్కడికి వెళ్లకూడదని ధర్మాసనం పేర్కొంది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావు గత డిసెంబర్ నెలలో సిట్ ఎదుట లొంగిపోయారు. ఆయన్ని కస్టోడియల్ ఇంటరాగేషన్ చేసేందుకు సిట్‌కు సుప్రీంకోర్టు అనుమతించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ జాయింట్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, దర్యాప్తు అధికారి వెంకటగిరి విచారించారు. ప్రభాకర్ రావు వినియోగించిన జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాల సమాచారం గురించి పలు ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావును గత డిసెంబర్ నెల 19 వరకు పోలీస్ కస్టడీలోనే ఉంచి విచారించారు. సిట్ కార్యాలయంలో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సిట్ విచారణలో తన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌ల్లాంటి డివైజ్‌ల పాస్‌వర్డ్‌లు తనకు గుర్తు లేవని ప్రభాకర్‌రావు చెప్పడంతో సుపరిచితమైన పది అప్షన్లను ఎంచుకొని పాస్‌వర్డ్‌లను గుర్తించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆయనకు స్పష్టం చేసింది. ఆ ప్రయత్నంలోనే ప్రభాకర్‌రావు కొన్ని పాస్‌వర్డ్‌లను చెప్పడంతో ఆయా డివైజ్‌లను తెరిచి ఎఫ్‌ఎస్‌ఎల్‌లో డేటాను రిట్రీవ్ చేయడంపై సిట్ దృష్టి సారించింది. వాటిల్లోని డేటాను తొలగించినట్లు ఎఫ్‌ఎస్‌ఎల్ విశ్లేషణలో తేలింది. అదే విషయమై నాడు సిట్ ప్రశ్నిస్తే డివైజ్‌ల్లోని తన వ్యక్తిగత సమాచారాన్ని మాత్రమే తొలగించానని ప్రభాకర్‌రావు వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలంలో వాస్తవమెంత అని తెలుసుకునేందుకు జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాలను లోతుగా విశ్లేషించడంపై సిట్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ విధానం

మొదటిపేజీ తరువాయి..

చేపట్టింది. ఈ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ఇదే తరహా అభ్యర్థనతో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న మరో పిటిషన్‌తో ఈ వ్యాజ్యాన్ని జత చేసింది. మాజీ బ్యూరోక్రాట్ జ్ఞానేంద్ర కుమార్ ఖరే ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్‌ను అమలు చేయకపోవడం ఏకపక్షమని, రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘించడమేనని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ వర్గాల్లోని ఉన్నత వర్గాలకే పదేపదే అందుతున్నాయని, దీనివల్ల ఆ వర్గాల్లోనే 'కులంలో కులం' ఏర్పడుతోందని పిటిషనర్ వాదించారు. దీని ఫలితంగా అత్యంత వెనుకబడిన నిరుపేదలు అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దేందుకే రిజర్వేషన్లు ఉద్దేశించినవని, అవి శాశ్వత హక్కుగా మారకూడదని పిటిషన్‌లో తెలిపారు. ఓబీసీలకు క్రీమీలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టిన ఇంద్రా సహానీ కేసు తీర్పును కూడా ఇందులో ప్రస్తావించారు.



ఎస్సీ, ఎస్టీలలో ఉప వర్గీకరణ రాజ్యాంగబద్ధమేనని, వారికి క్రీమీలేయర్ వర్తింపజేయవచ్చని ఇటీవల ఓ రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కూడా పిటిషనర్ ఉటంకించారు. రిజర్వేషన్ల ఫలాలు సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు చేరేలా చూడటానికి క్రీమీలేయర్ గుర్తింపు, మినహాయింపు కోసం ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని ఆయన కోరారు.

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

హైదరాబాద్,మార్చి 10(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు.

శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానము
ఇండ్లకోటయ్యగూడెం, నిడమనూరు మండలము, నల్లగొండ జిల్లా
టెండర్-కం-బహిరంగ వేలముల ప్రకటన
లేఖ నెం. 01/ఎస్.కె.ఎం.టి/2026, తేది 10-03-2026
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! సదరు దేవస్థానమునకు సంబంధించిన బహిరంగ వేలము తేది: 17-03-2026, మంగళవారం రోజున ఉదయం 11-00 గంటలకు సహాయ కమీషనరు వారి కార్యాలయము, నల్లగొండ నందు దేవాదాయ - ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షములో నిర్వహించబడును. వేలము వివరము: 1) పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు 2) కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను హక్కు. డిపాజిట్ డి.డి.: 1) రూ.1,00,000/- 2) రూ. 1,00,000/-. కాలపరిమితి: 18-03-2026 నుండి 17-03-2027 వరకు. కావున పైన తెలిపిన టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తి గల వారు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ 9703662667 సంప్రదించగలరు.
ఇట్లు
చెవిటి అంజనేయులు, ఫౌండర్ ట్రస్టీ సిరికొండ నవీన్, కార్యనిర్వహణాధికారి
R.O.No.16769-PP/CL/ADVT/1/2025-26, Date: 10.03.2026

## రంజాన్ సందర్భంగా ముస్లిం నిరుపేదలకు "ఓకే ఆర్" ఫౌండేషన్ తరపున సరుకుల పంపిణీ



**ఖానాపూర్ మార్చ్ 10 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం నిరుపేద కుటుంబాలకు ఓకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ మంగళవారం చేసారు ఫౌండేషన్ అధ్యక్షులు వడ్డేపల్లి కృష్ణంరాజు నివాసంలో జరిగింది. ఇందులో పలు పేద కుటుంబాలకు చెందినవారికి సుమారు10,వెల 500 రూపాయలు విలువ గల బియ్యం, పప్పు దినుసులు నూనె ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఓ కే ఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

## పురగురి క్షత్రియ పెరిక సంఘం కార్యవర్గం ఎన్నిక



**జన్నారం, మార్చ్ 10 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల పురగిరి క్షత్రియ పెరిక సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున మండల అధ్యక్షుడు కానుగంటి శివలింగు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు గా ఎంబడి సత్యం, ఉపాధ్యక్షులుగా పేరం శ్రీనివాస్, మెంగని వెంకటేష్,బెడద గోపాల్, మల్యాల మహేష్, కదార్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా గూడ అశోక్, జాయింట్ సెక్రటరీగా కానగంటి దేవయ్య,కోశాధికారిగా పంచేర్పుల మహేష్, జాయింట్ కోశాధికారులుగా బొలిశెట్టి భూమయ్య, పేరం మహేందర్, ప్రచార కార్యదర్శిగా మెండ సురేష్, కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, వెంకన్న, శ్రీనివాస్, జనార్ధన్, సుభాష్, నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన




**జన్నారం, మార్చ్ 10 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హై స్కూల్ మరియు స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బయటకు ఎలా వెళ్ళాలి,ఫైర్ ఎక్స్టింగ్విషర్‌ను ఎలా ఉపయోగించాలి,అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నివారించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,ఆకాడమిక్ డైరెక్టర్ రజితా రెడ్డి, సిబిఎస్ఇ స్కూల్ ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్,ఏవో కృష్ణ,ఉపాధ్యాయులు సెంటిష్,నాగేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనాలు పరిశుభ్రంగా ఉండాలి

### కలెక్టర్ హరిత




**ఆసిఫాబాద్, టౌన్ మార్చి 10 ప్రజా జ్యోతి :** ఉద్యానవనాలను సందర్శించే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పిల్లల ఉద్యానవనంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి. అహ్మద్, కౌన్సిలర్లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవనాలను సందర్శించే వారికి సౌకర్యవంతమైన వాతావరణం ఉండేలా నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా చెత్తకుండీలలో వేయాలని ప్రజలకు సూచించారు. ఉద్యానవనంలోని మొక్కలు, గడ్డి ఎండిపోకుండా ప్రతిరోజూ నీరందించాలని నిర్వాహకులకు తెలిపారు. పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణంలో రోజూ పారిశుధ్య పనులు నిర్వహించి చెత్తను తొలగించాలని, దోమల వ్యాప్తిని నివారించేందుకు మందులు పిచికారీ చేయాలని ఆదేశించారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు--అధికారులు సమన్వయంతో పనిచేస్తే పట్టణాన్ని అభివృద్ధితో పాటు సుందర వనంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానంద్, కౌన్సిలర్లు వినోద్, స్వప్నరాణి, కృష్ణమ్మ, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉప సర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణ శిబిరం

### చట్టం పోలీస్ కేసుల పట్ల అవగాహన కల్పించిన సీఐ అజయ్ కుమార్





**ఖానాపూర్ మార్చి 10 (ప్రజా జ్యోతి) :** ఇటీవల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా ప్రతినిధులుగా ఎంపికైన ఉప సర్పంచ్లు.వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గత రెండు రోజులుగా ఎంపీడీవో రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అయితే చట్టం పోలీస్ కేసుల పట్ల అవగాహనను ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ వివరించారు గ్రామపంచాయతీ చట్టం తోపాటు నిధుల్లో అవకతవకాలు ప్రజలతో అమర్యాదగా ప్రవర్తించడం వల్ల చెలరేగే పోలీస్ కేసులను ఎలా నివారించుకోవాలో గ్రామ ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యులకు క్లుప్తంగా వివరించారు గ్రామ అభివృద్ధి సమయం లో వివిధ డ్రైనేజీలు తో పాటు నూతన గృహ ఇతరత్రా ప్రహరి గోడ కంచె తదితర కట్టడాల పట్ల కట్టడాలు వార్డు ప్రజలకు ఇబ్బంది కలక్కుండా గృహ నిర్మాణాలు పక్క గృహానికి ఆటంక పరచకుండా అతిక్రమించిన వారి వచ్చే కేసులు నివారించేందుకు మొదట గ్రామాల్లో పారదర్శకంగా చర్చించుకుని పోలీసుల వరకు రాణించకుండా బాధ్యత ప్రజా ప్రతినిధులుగా వార్డు సభ్యులకు గ్రామ ఉపసర్పంచ్ లపై ఉందని, అలాగే అనవసర విషయాల పట్ల ఆవేశాలకు లోనై పరస్పరగా దాడులు చేసుకోవడం కొట్టుకోవడం తిట్టుకోవడం లాంటి సమస్యని కూడా సాధ్యమైనంతవరకు చట్టాన్ని అతిక్రమించకుండా పరిష్కరించుకోవాలని తప్పనిసరి అయితే చట్టపర చర్యలకు కేసు వేస్తే తాము సిద్ధంగా ఉన్నామని సీఐ అజయ్ కుమార్ తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ పంచాయతీ అధికారి రత్నాకర్ రావు తోపాటు మండలంలోని ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశ్రీ కళా ప్రపూర్ణ కాంతారావు అవార్డు ప్రధానోత్సవం



**మంచిర్యాల, 10, మార్చి (ప్రజా జ్యోతి) :** భారత్ కల్చరల్ అకాడమీ మరియు తెలంగాణ టెలి ఫిలిం టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "2025 పద్మశ్రీ కళా ప్రపూర్ణ కత్తి కాంతారావు అవార్డు" ప్రధానోత్సవం సోమవారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్ సినిమా హాలులో ఘనంగా జరిగింది. రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమం కళాకారుల సమ్మేళనంగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ టెలి ఫిలిం అసోసియేషన్ ఫౌండర్, ప్రముఖ టీవీ--చలనచిత్ర రచయిత, దర్శకుడు, ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు అవార్డు గ్రహీత, ఆసిఫాబాద్‌కు చెందిన నాగబాల దండనాయకుల సురేష్ కుమార్ కన్వీనర్‌గా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, కళాకారులు, మీడియా ప్రతినిధులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన హాస్య నటనతో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు నటకిరీటి డాక్టర్

### పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు

రాజేంద్ర ప్రసాద్ కు "2025 పద్మశ్రీ కళా ప్రపూర్ణ కాంతారావు అవార్డు" ప్రదానం చేశారు. నటరత్న ఎన్టీ రామారావు శిష్యుడైన రాజేంద్ర ప్రసాద్ అనేక భాషల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన విషయం తెలిసిందే.

అవార్డు స్వీకరించిన అనంతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కాంతారావు వంటి మహానటులతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. వారి సినిమాలలో జరిగిన అనేక హాస్య సంఘటనలను ప్రస్తావిస్తూ సభలోని ప్రేక్షకులను, అతిథులను ఆనందంలో ముంచెత్తారు. ఈ అవార్డు తనకు గొప్ప ప్రోత్సాహమని, కళామాతకు జీవితాంతం సేవ చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా విశిష్ట అతిథులు రాజేంద్ర ప్రసాద్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అవార్డును అందజేశారు. తెలంగాణలో తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరగా, దానికి తాను సానుకూలంగా స్పందిస్తూ కళారంగంలో సేవ కొనసాగిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖులు ఎస్.వి. కృష్ణారెడ్డి, వేణుగోపాల చారి, పురాణం సతీష్, రామ్ చందర్, వి6 రిపోర్టర్ కవిత, కాంతారావు కుమారుడు తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు కూడా అవార్డులు అందజేశారు. ఇదే కార్యక్రమంలో కొమరం భీం జిల్లా ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు ఈర్ల సునీల్ కుమార్, జిల్లా సాంస్కృతిక సమైక్య వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిది గోపాలకృష్ణ సహా వివిధ జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కళాకారుల సమ్మేళనంగా జరిగిన ఈ వేడుక కన్నుల పండుగగా నిలిచింది.

### శ్రీరాంపూర్ జీఎంను మర్యాదపూర్వకంగా

# కలిసిన మంచిర్యాల మేయర్, కార్పొరేటర్

### ప్రజా సమస్యల పరిష్కారానికి రెండు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలి - మేయర్ ధర్ని మధుకర్

**మంచిర్యాల, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మనగంటి శ్రీనివాస్‌ను మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్‌తో కలిసి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ వేల్పుల రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై కులంకషంగా చర్చించారు. మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మేయర్ ధర్ని మధుకర్ పేర్కొన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సమస్యలపై చర్చించి వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలని జీఎంను కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సమిష్టిగా పనిచేద్దామని ఆయన తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగరావ్‌కు మంచి పేరు వచ్చేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని జీఎం మనగంటి శ్రీనివాస్‌ను మేయర్ కోరారు. ఈ సమావేశంలో పలు స్థానిక అంశాలపై సానుకూలంగా చర్చ జరిగినట్లు తెలిపారు.




## నిర్మల్ పోలీస్ మి పోలీస్

### నేడు బైంసా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు జిల్లా ఎస్పీ డాక్టర్, జీ జానకి షర్మిల అందుబాటులో




**ఖానాపూర్ మార్చ్ 10 (ప్రజాజ్యోతి) :** ప్రతి సోమవారం జిల్లాలోని పలు మండల గ్రామాల వారీగా ప్రజా ఫిర్యాదుల్ని స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభిలాష అభినవ్తో పాటు జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల సైతం ప్రజా సమస్యల్ని అర్జీల రూపంలో స్వీకరించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నది జిల్లా ప్రజలకు విదితమే అయితే సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రతి బుధవారం బైంసా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందుబాటులో ఉండి ఆ ప్రాంత ప్రజా ఫిర్యాదుల్ని స్వీకరించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని నేడు జరిగే ప్రజా ఫిర్యాదులకార్యక్రమాన్ని బైంసా ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఎస్పిపిఆర్ఓ ప్రకటనలో తెలిపారు.

## తాను చదువుకున్న కళాశాల పరిసరాలను కలియతిరిగి సౌకర్యాలు మెరుగుపరుస్తాం

### పూర్వ విద్యార్థి ప్రస్తుత ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి





ఖానాపూర్ మార్చు 10(ప్రజా జ్యోతి) తాను చదువుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో మంగళవారం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ కళాశాల మొత్తం కలియ తిరుగుతూ అన్ని గదులతో పాటు ల్యాబ్ సైన్స్ పరీక్షించారు కళాశాల లోని పలు పరిసరాల్లో విద్యుత్తు కనెక్షన్ వైర్లు వేలాడడం విద్యార్థులు స్టాప్ ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వసతులను లెక్చరులతో ఆరా తీసి సౌకర్యాలు మెరుగుపరుస్తామని వెల్లడించారు తాను చదివిన రోజుల్లోని తీపి జ్ఞాపకాలను లెక్చరులతో అక్కడున్న విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కళాశాలలో చదివి ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోబడి ఈ సమస్యని పరిష్కరించే బాధ్యత తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని బొజ్జుపటేల్ "ప్రజా జ్యోతి"తో అన్నారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు



**నేరడిగొండ, మార్చి 10:(ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని జెడ్‌పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్ విద్యార్థులకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పాఠశాల ఆవరణను రంగురంగుల తోరణాలు, బెలూన్లతో అలంకరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ లావుడ్య పద్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు సభికులను అలరించాయి. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో గడిపిన తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞ తలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాజీపూర్ పీహెచ్‌సీలో స్పెషలిస్ట్ వైద్య శిబిరం ప్రారంభం

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహణ



**మంచిర్యాల, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత మార్గదర్శకత్వంలో ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని హాజీపూర్ సర్పంచ్ శ్రీమతి మాధవరపు శ్రీలత రామారావు, వైద్యాధికారి డాక్టర్ లహరి కలిసి ప్రారంభించారు. శిబిరాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్ సందర్శించి నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ షబ్బీర్ అహ్మద్, డాక్టర్ కీర్తి, డాక్టర్ విక్రమ్, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ శిల్ప తదితరులు వైద్య సేవలు అందించారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు, ఎముకల వైద్యులు, కంటి వైద్యులు, పంటి వైద్యులు, జనరల్ ఫిజీషియన్‌లు, ప్రసూతి వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు స్పెషలిస్ట్ వైద్య సేవలను అందించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ శిబిరంలో మాతా--శిశు సంరక్షణ సేవలు, టీకాల కార్యక్రమం, 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వాతావరణ మార్పుల కారణంగా వ్యాపించే సంక్రమణ వ్యాధులు, దోమల ద్వారా వచ్చే మలే రియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామపం చాయతీ సహకారంతో నివారణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించడంతో పాటు కంటి పరీక్షలు కూడా చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో భాగంగా క్షయవ్యాధి నియంత్రణకు సంబంధించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించి మందులు అందించడం, అవగాహన



కల్పించడం, పౌష్టికాహారం అందించే కార్యక్రమాలపై వివరించారు. ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. మానసిక సమస్యలపై ఉచిత కౌన్సిలింగ్ కోసం టెలీ--మనస్ టోల్ ఫ్రీ నంబర్ 14416ను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ లహరి, సీహెచ్‌ఓ లింగారెడ్డి, రఘుపతి, సూపర్వైజర్లు, ఆశా ఆరోగ్య కార్యకర్తలు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్య సిబ్బంది సత్యం, సూపర్వైజర్ పద్మ మార్తా తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరం ప్రజలకు ఎంతో లాభదాయకమని స్థానిక సర్పంచ్ శ్రీమతి మాధవరపు శ్రీలత రామారావు తెలిపారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రతకు ప్రాధాన్యం

- తీగలపల్లి గ్రామంలో శుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటిన అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్, మార్చి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐదో రోజు నవాబుపేట మండలంలోని తీగలపల్లి గ్రామ పంచాయతీలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పి సీఈఓ, ఇంచార్జి డిపిఓ వెంకటరెడ్డి కలిసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, డ్రైన్లు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టారు. అనంతరం పాఠశాల ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం నాయక్, ఎంపీఓ భద్రు నాయక్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, సర్పంచ్ లక్కమ్మ నారాయణ, ఉప సర్పంచ్ జి. అనిత రాజు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో పరిశుభ్రత కార్యక్రమాలు

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గృహ నిర్మాణ శాఖ చర్యలు

మహబూబ్‌నగర్, మార్చి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జడ్చర్ల మండలంలోని బండమీదిపల్లి, ఖానాపూర్ గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ కాలనీల పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో



కాలనీల ఆవరణను శుభ్రం చేయించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా నివాస ప్రాంతాల్లో చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను సూచించారు. ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్య కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే స్మరణ

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 10: చదువుల తల్లి సావిత్రి భాయ్ పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్ గద్వాల జిల్లా కేంద్రం లోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశపు తొలి మహిళాఉపాధ్యాయురాలు,సంఘ



సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి ప్రతి ఏటా మార్చి10న జరుపు కుంటున్నాం.1897లో ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ ఆమె ఈ తేదీన కన్నుమూశారు.స్త్రీ విద్య,సమానత్వం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలేను భారతీయ నారీవాద తల్లి గా క్రాంతిజ్యోతిగ అభివర్ణిస్తారు అని తెలిపారు.భర్త మహాత్మ జ్యోతిబాపూలే తో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. కుల వివక్ష,లింగ వివక్ష, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా,వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు అని అన్నారు.1897లో ప్లేగు వ్యాధితో బాధపడుతున్న వారికి సేవ చేస్తుండగా, ఆమెకు కూడా ప్లేగు సోకి 66 ఏళ్ల వయసులో మరణించారు.ఆమె నిస్వార్థ సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంజిపేట అంజి,రవి, దొరబాబు,తిమ్మన్న జయన్న,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన పెంచాలి: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి): సమాజంలో వృద్ధుల సంక్షేమ చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించి వారికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు. సమాజంలో వృద్ధులు కుటుంబ పరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కమిటీ సభ్యులు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు సంరక్షించేలా సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల బాధ్యత అని తెలిపారు. జిల్లాలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం తరఫున వీటిని పరిష్క రించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఇప్పటివ రకు వృద్ధుల సమస్యలపై జిల్లాలో 127 ఫిర్యాదులు అందగా, వాటిలో 65 పరిష్కరించా మని తెలిపారు. వృద్ధుల కోసం జిల్లాలో డే కేర్



సెంటర్ కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కమిటీ సభ్యుల సూచన మేరకు వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కళాజాత బృందాలు, సామాజిక మాధ్యమాల ద్వారా సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ బాలాజీ నాయక్, డీఎంహెచ్‌వో సాయినాథ్ రెడ్డి, డీడబ్ల్యూవో సుధారాణి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 10 (ప్రజా జ్యోతి): ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య,లక్ష్మీకాంత్



రెడ్డి గ్రామీణ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశపు అతిపెద్ద క్రీడా వేడుక ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు పార్లమెంటు పరిధిలోని మన పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో అన్ని మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రాల్లో పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రికెట్, కబడ్డీ,కోకో,వాలీబాల్, పరుగు పందెం క్రీడలను మండల స్థాయిలో,నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రీడాకారులు మరియు యువత ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరుతున్నామని అన్నారు. ప్రతి భావంతులైన యువకులు ఉన్న దేశంలో క్రీడా రంగంలో ఆదర్శ ప్రోత్సాహం లేకపోవడం వల్ల



పోటుపడేందుకు గాను ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతం నుండి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 16 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల కు ఉన్నవారందరికి పురుషులు మరియు మహిళలకు వేరువేరుగా పోటీలను నిర్వహిస్తున్నమని అన్నారు. మార్చి 9 నుండి 24 వరకు QR కోడ్ (స్కానర్) ద్వారా లేదా ప్రతి మండలంలో ఇన్చార్జి ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 9 నుండి 24 వరకు క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ,పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తున్నామని అన్నారు. అందరూ కూడా ఈ యొక్క క్రీడా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కర్ని స్వామి, భూత్పూరు మాజీ సర్పంచ్ హనుమంతు, కనకరాజు, వాకిటి మల్లేష్ మండల అధ్యక్షులు జయానంద రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నల్లే నర్సప్ప, బీజేవైఎం జిల్లా నాయకులు భరత్, మాద్వార్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మంజు రాజశేఖర్,విజయ్ కుమార్ కౌన్సిలర్లు పీకే నరసింహ,టప్ప కృష్ణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వన్నాడ శ్రీకాంత్ ,పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్ టప్ప అశోక్, శివరాములు, ఆంజనేయులుచందాపూర్ రాము, రాకేష్, నాగరాజు ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం కీలకం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మార్చి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయంగా నిర్వహించేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సిఎస్ పిలుపుని చ్చారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా పనిచేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ఈనెల 12న ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణా తరగతులను విజయవంతం







కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 12వ తేదీన స్థానిక సంస్థల, ఇతర ప్రజాప్రతినిధులతో నిర్వహించు శిక్షణ కార్యక్రమంపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నూతనంగా ఎన్నికైన సర్పంచులు,కౌన్సిలర్లకు పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగేందుకు 99 రోజుల ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.ఇందులో భాగంగానే ఈనెల 12వ,తేదీన ప్రజా ప్రతినిధు లకు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని,దాని ప్రకారం జూన్ 12వ,తేదీ వరకు మాట్లాడుతూ,ఈనెల 12న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో ఉదయం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పది థీమ్ లను వివరించడం జరుగుతుంద న్నారు.అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై తెలియజేస్తా మన్నారు.గ్రామస్థాయి నుంచి వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్న వారి సంఖ్య,ఇతర వివరాలన్నీ క్రోడీకరించడం జరుగుతుంద న్నారు.ఆయా అంశాలను సజావుగా నిర్వహించేం దుకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేసేందుకు ఆయా శాఖల అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని ఆయా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేసినందున దాని ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు.శిక్షణ కార్యక్రమానికి రావాల్సిందిగా ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ (రెవిన్యూ),నర్సింగరావు (స్థానిక సంస్థలు),అదనపు ఎస్పి శంకర్,ఆర్డీవో శ్రీనివాస రావు,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రాంత సాగునీటి ప్రాజెక్టులకు వేగం ప్రత్యేక చర్యలు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 20 నెలల్లో పూర్తి చేస్తాం

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి పాలమూరు ప్రాంతానికి చెందిన ముఖ్య సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి రైతులకు త్వరగా సాగునీటి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పీ.ఆర్.ఎల్.ఎస్ ను వచ్చే 20 నెలల్లో పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామని రాష్ట్రా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా రైతులకు నీళ్లు అందిస్తామని వివరించారు రాష్ట్ర ప్రజలకు సాగునీరు త్వరలోనే అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, కొయిలసాగర్ సాగునీటి ప్రాజెక్టుల పనులను 2027 మార్చి నాటికి



పూర్తి చేస్తామని తెలిపారు. తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగా వినియోగించుకుంటామని ఒక్క బొట్టు కూడా వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేశారు.ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తు న్నట్లు నీటిపారుదల శాఖ మంత్రిలు తెలిపారు. వచ్చే ఏడాది కాలంలో కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.909 కోట్లు, నెట్టంపాడు ప్రాజెక్టుకు రూ.252 కోట్లు, భీమా ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, కొయిలసాగర్ ప్రాజెక్టుకు రూ.185 కోట్లు కేటాయించామని చెప్పారు.ఈ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేసేందుకు భూసేకరణ మరియు పునరావాస చర్యలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల కోసం భూసేకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ పనుల కోసం జూన్ 2 నాటికి రూ.5,000 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.2014 తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు.పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో నీటి ఎత్తిపోతల పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలం కు మార్చడం వల్ల ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం జరిగిందని అన్నారు.ఇదే విధంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో తుమ్మిడిహట్టి స్థానంలో మేడిగడ్డను ఎంచుకోవడం కూడా తెలంగాణ రైతులకు అన్యాయం చేసిన నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అవసరమైన నిధులను కేటాయించి ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు అన్ని పనులు పారదర్శకంగా,చట్టబద్ధంగా చేపడతామని స్పష్టం చేశారు.కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రైతులకు నీటి అందుబాటు పంటల ఉత్పత్తి పెరుగుదల మరియు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కేంద్రిత విధానాలతో ముందుకు సాగుతోందని తెలిపారు.పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు గత ప్రభుత్వం రూ.35,200 కోట్లకు పరిపాలనా అనుమతి ఇచ్చి సుమారు రూ.27,000 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన అన్నారు. 2023 సెప్టెంబర్‌లో ఒక పంపును కేవలం గంటపాటు మాత్రమే నడిపారని, ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగి రూ.55,000 కోట్లకు పైగాచేరిందని,డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ కలుపుకుంటే మొత్తం వ్యయం రూ.80,000 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. అయినప్పటికీ ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటివరకు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కోసం రూ.7,161 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ప్రాజెక్టు పనులకు రూ.6,718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావా సానికి రూ.63.65 కోట్లు మరియు ఇతర పనులకు రూ.94 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.జూరాల ప్రాజెక్టు డీసిల్టింగ్ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో డీసిల్టింగ్ పనులను వెంటనే చేపట్టాలని సాగునీటి శాఖ అధికారు లకు మంత్రులు ఆదేశించారు. 1995లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదట 11.94 టీఎంసీల స్థూల నిల్వ సామర్థ్యంతో రూపుదిద్దుకున్నప్పటికీ, కాలక్రమేణా మట్టికూడిక కారణంగా ప్రస్తుతం సుమారు 9 టీఎంసీలకు తగ్గిందనితెలిపారు.డీసిల్టింగ్ ద్వారా తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో వినియోగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు.తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగా వినియోగించుకుంటామని మంత్రి మళ్లీ స్పష్టం చేశారు ఇటీవల ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 148.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదు కావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. అలాగే సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20,000 కోట్లు నేరుగా జమ చేశామని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నది చెప్పారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రత్యేక దృష్టి సారించాలి

అచ్చంపేట మార్చి 10( ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" పై ప్రత్యేక దృష్టి సారించి, అచ్చంపేట మున్సిపాలిటీలో సమర్థవంతంగా అమలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మున్సిపల్ శాఖ అధికారులు ఆదేశించారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని 3వ వార్డు హిందూ స్మశాన వాటికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన శ్మశానంలో ముళ్లచెట్ల తొలగింపు, పరిశుభ్రత కార్యక్రమాలను నాగర్ కర్నూల్ జిల్లా



కలెక్టర్ బాధావత్ సంతోష్ పరిశీలించారు. స్మశాన వాటికలోని ముళ్ల కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, దహన సంస్కారాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా దారి వసతులను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు వివిధ శాఖలకు సంబంధించిన పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు నిర్వహించ నున్నట్టు..అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి–పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట మున్సిపల్ చైర్మెన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డీఓ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ మురళి, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు

## దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలలను ప్రారంభించింది సావిత్రిబాయి.

11వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్

కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప నివాసంలో ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడిన గుండ్రాతి కౌన్సిలర్ స్వప్న సొసైటీలో మహిళలపై జరుగుతున్న హత్యలు నేరాలు బాల్య వయసు బాలికలపై జరుగుతున్న హత్యలను హరికట్టాలని సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకల సందర్భంగా కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న మాట్లాడారు,సమాజంలో పుట్టి పెరిగిన సావిత్రిబాయి చిన్న వయసులోనే జ్యోతిరావు పూలేను వివాహం చేసుకుంది మరియు ప్రారంభంలో నిరక్షరాస్యురాలు. ఆమె భర్త ఇంట్లో చదువు ద్వారా మరియు తరువాత సఖారామ్ యశ్వంత్ పరంజ్‌పే మరియు కేశవ్ శివరామ్ భావల్కర్ మార్గదర్శకత్వంలో ఆమె విద్యను ప్రారంభించారు. 9 ఆమె పూణే మరియు అహల్యానగర్‌లలో ఉపాధ్యాయ శిక్షణ పొంది భారతదేశంలో మొట్టమొదటి వృత్తిపరంగా శిక్షణ పొందిన మహిళా ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయురాలిగా మారింది 1848లో జ్యోతిరావు మరియు సగుణబాయి క్షీర్‌సాగర్‌లతో కలిసి సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ ఆమె పూణేలోని భిదేవాడలో గణితం సైన్స్ మరియు సామాజిక అధ్యయనాల ప్రగతిశీల సిలబస్‌పై దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది.సావిత్రి బాయి కెరీర్‌లో బాలికలు మరియు అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో ఆమె అవిశ్రాంత కృషి గుర్తించబడింది 1851 నాటికి, ఆమె మరియు జ్యోతిరావు పూణేలో దాదాపు 150 మంది విద్యార్థులతో మూడు బాలికల పాఠశాలలను నిర్వహించారు మహిళల హక్కులను ప్రోత్సహించడానికి 1851లో మహిళా సేవా మండల్ మరియు 1853లో వితంతువుల కోసం శిశు హత్యల నివారణ కేంద్రం బాల్హత్య ప్రతిబంధక్ గృహ వంటి చొరవలతో పాటు వారు మొత్తం 18 పాఠశాల లను ప్రారంభించారు.సావిత్రిబాయి సాహిత్య రచనలలో కావ్య పూలే 1854 మరియు బవన్ కాశీ శుభోద్ రత్నాకర్ 1892 ఉన్నాయి ఆమె 1897లో బుబోనిక్ ప్లేగుతో మరణించింది నేడు భారతదేశంలో ఆధునిక విద్య యొక్క తల్లిగా ఆమె వారసత్వం కొనసాగుతోంది స్మారక చిహ్నాలు సంస్థాగత పేర్లు మరియు సాంస్కృతిక ప్రాతినిధ్యాల ద్వారాస్మరించబడు తుంది. సొసైటీలో మహిళను అన్నింటిలోనూ పురుషులతో సమానగా సొసైటీలో భావించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ అని వివరించారు.




## ఉద్యమకారుల పక్షాన ఇచ్చిన హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి



**హసన్ పర్తి,మార్చి-10(ప్రజాజ్యోతి) :** తెలంగాణ హైకోర్టు ఉద్యమకారులకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్(టియుఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యంత కీలకమైన మిలియన్ మార్చ్ హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై 2011 మర్చి 10న జరిగింది.మంగళవారం టియుఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద మిలియన్ మార్చ్ యాదిలో... ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమమే ఊపిరిగా ప్రత్యేక రాష్ట్రం కోసం యవ్వనాన్ని ధారపోశారన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధముగా హైకోర్టు తీర్పును గౌరవించి త్వరగా ఉద్యమకారులను గుర్తించడానికి సబ్ కమిటీ వేసి ఆదుకోవాలన్నారు. ఈనెల 16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఒకవేల కాలయాపన చేస్తామంటే అన్ని ఉద్యమ సంఘాలు ఒక్కటై ఉద్యమాన్ని ఉధృతం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకిరెడ్డి, రాష్ట్ర నాయకులు కనకం కుమారస్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిలువేరు రమేష్, ఫోరమ్ నాయకులు కల్లిపెల్లి రాజు, సౌరం నాగరాజు, బుర్ర రవి, మచ్చ మొగిలి, ముక్కెర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**దేవరుప్పుల మార్చి 10, (ప్రజాజ్యోతి) :** గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువులకు రోగాలు రాకుండా టీకాలు వేయించుకోవాలని రైతులను కోరారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ శిల్ప, కాసారపు ధర్మారెడ్డి, గోడిశాల శ్రీనివాస్, పత్తేపురపు శేఖర్, చిలుకూరి ఉమేష్, సందీప్, సంతోష్, సురేష్, సోమయ్య, అఖిల్, తదితరులున్నారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి) :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా పరిశీలించారు. ధర్మ కంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణ ను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రంలో హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.

## నిరుపేద కుటుంబనికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం

### అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి9 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ కొత్త రాయపర్తిలో మంగళవారం నిరుపేద కుటుంబనికి చెందిన రాగిపెల్లి రాజబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి ఇద్దరు ఆడపిల్లలు, భార్య అనాధగా మారడంతో, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బందెల బాలరాజు, గజావెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు ఉబ్బని సింహాద్రి, పీరని వెంకన్న, ఐత జంపి, గారే విష్ణు, స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీలకు

# రూ.1000 కోట్లు కేటాయించాలి





**హనుమకొండ మార్చి 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం 2026--27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్లు సబ్సిడీగా కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక (సహకార) సంఘాల అభివృద్ధి, సంక్షేమ సమాఖ్య రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తొవిటి సదానంద చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (హైదరాబాద్) కు అనుబంధంగా ప్రాథమిక విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీలు 1964 కేంద్ర, రాష్ట్ర సహకార చట్టం ప్రకారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో 11 నుంచి 15 మంది సభ్యులతో ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ పొందుతాయని తెలిపారు.అయితే గత ఒక సంవత్సరంగా కొత్త సొసైటీల రిజిస్ట్రేషన్ నిలిచిపోయిందని, ఆన్‌లైన్ సీసీజీ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని వారు కోరారు.అలాగే విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు పాలక మండలిని నియమించాలని, సొసైటీల ద్వారా విశ్వ బ్రాహ్మణులకు ఉపాధి, వృత్తిపరంగా ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలనితెలిపారు.2023--24 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీ కార్పొరేషన్లకు అనుబంధంగా ఉన్న కోఆపరేటివ్ సొసైటీలకు ఒక్కొక్కటికి రూ.10 లక్షల సబ్సిడీ ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు.కాబట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుకు వచ్చి 11 బీసీ కులాల ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించి సొసైటీలకు సబ్సిడీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోలోజు రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాచనపల్లి కవిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాచనపల్లి రజిత తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి





### ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రాములు..

**పరకాల, మార్చి 10 (ప్రజాజ్యోతి) :** ఆత్మ పరకాల డివిజన్ వారి సౌజన్యంతో వ్యవసాయ శాఖ రెండు రోజుల రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రాములు పాల్గొని మాట్లాడారు., నేల ఆరోగ్యం పరిరక్షణ కొరకు రైతులు చేయవలసిన పనులు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా రైతులు నేలకు అవసరం మేరకు మాత్రమే దున్నుకోవాలని, ఎక్కువసార్లు దున్ని నటిలైయితే నెలలో సేంద్రియ కార్బన్ తగ్గిపోతుందని అదే విధంగా వివిధ పంటలలో నత్రజని, వాడకం మెలకువలను, అది నత్రజని బురద పదనులో వేసుకోవాలని వీలైనంత మేరకు ఎక్కువసార్లు వేసుకోవాలని సూచించారు. భాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలని, పొటాషియం తప్పక రైతులు అన్ని పంటలలో సిఫారసు మేరకు వేసుకోవాలని మరి ముఖ్యంగా రైతులు వివిధ పంటల వచ్చేటువంటి అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నాలని తద్వారా నేలలో కార్బన్ వృద్ధి చెంది నేలలో సూక్ష్మజీవులు సాంద్రత పనితనం పెరిగి పోషకాల యొక్క వినియోగ సామర్థ్యం పెరుగుతుందని సూచించారు. అదేవిధంగా రైతులు రాబోయే రబీ పంట తర్వాత విధిగా భూసార పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని, పరీక్ష ఆధారిత ఎరువులను వివిధ పంటలలో వాడినట్లయితే నేల ఆరోగ్యం తో పాటు రైతులకు ఆర్థికంగా లాభంగా ఉంటుంది మరియు నేల నీటి వాతావరణ కాలుష్యం తగ్గించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పరకాల కె జగదీశ్వర్ రెడ్డి, ఏవో పరకాల ఎస్ శ్రీనివాస్, ఏఈఓ లు శైలజ, రజాక్ ,కాటం రాజు, రైతులు పాల్గొన్నారు.

### మహిళా విద్యకు తొలి దీపం వెలిగించిన

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

- మహిళా విద్యకు మార్గదర్శకురాలు ప్లేగ్ సేవల్లో ప్రాణాలు అర్పించిన సావిత్రిబాయి పూలే
- కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు



**ఏటూర్ నాగారం మార్చి 10 ప్రజాజ్యోతి :** మహిళా విద్యకు పునాది వేసి సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆమెకు ఏటూర్ నాగారంలో ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు చిటమట రఘు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు తొలి దీపం వెలిగించిన మహనీయురాలు అని కొనియాడారు. భర్త జ్యోతిరావు పూలే సహకారంతో దేశంలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం పాఠశాల ప్రారంభించి అన్ని వర్గాల ఆడపిల్లలకు విద్య అందించే గొప్ప సంస్కరణకు నాంది పలికారని తెలిపారు. ఆ కాలంలో మహిళలు చదవకూడదని, సమాజంలో వారికి స్వేచ్ఛ ఉండకూడదని చెప్పిన కులవాద ఆలోచనలను ఆమె ధైర్యంగా ఎదిరించారని అన్నారు. పాఠశాలకు వెళ్లే సమయంలో ఆమెపై బురద వేయడం, దూషణలు చేయడం వంటి అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ ఆమె వెనకడుగు వేయకుండా విద్యా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. మహిళా విద్యాభివృద్ధిలో ఫాతిమా షేక్ .వంటి సంస్కర్తల సహకారం కూడా ఉన్నదని తెలిపారు. అంతేకాకుండా 1897లో మహారాష్ట్రలో వ్యాపించిన ప్లేగు వ్యాధి సమయంలో బాధితులకు సేవలందిస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడేందుకు సావిత్రి బాయి పూలే అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. ప్లేగ్ వ్యాధితో బాధపడుతున్న ఓ బాలుడిని ఆసుపత్రికి తీసుకెళ్తూ ఆమెకు కూడా ఆ వ్యాధి సోకడంతో సేవ చేస్తూనే ప్రాణాలు అర్పించిన మహాతల్లి అని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతి ఆడపిల్ల చదువుకుని స్వతంత్రంగా జీవించగలిగే పరిస్థితి ఏర్పడటానికి సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలు, పోరాటాలే కారణమని తెలిపారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వివక్షలేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య. బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు. మండల నాయకులు గంపల శివ. పడిదల హనుమంతు. పాగా నాగరాజు. చంద్రసేన భయం కమల. సమ్మక్క.తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల పౌష్టికాహారంపై నాణ్యతపై ప్రత్యేక దృష్టి



- అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- సర్పంచ్ కావిరి అర్జున్

**ఏటూర్ నాగారం మార్చి 10 ప్రజాజ్యోతి :** ఏటూర్ నాగారం మండలంలోని రోహీర్ .గ్రామంలోని చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం రోహీర్ గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతగా అందుతున్నదా లేదా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముందుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్ అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే అంగన్వాడీ రిజిస్టర్‌లను తనిఖీ చేసి పిల్లల హాజరు, పౌష్టికాహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం (మిడ్‌డే మీల్) నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రతతో, నాణ్యమైన ఆహారం వడ్డిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించి పాఠశాల సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ పిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహారం ప్రతి రోజు నాణ్యతగా పిల్లలకు అందేలా అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య గ్రామ అభివృద్ధికి కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండగొర్ల తిరుపతి, కార్యదర్శి వీరు నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**హసన్‌పర్తి, మార్చి 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం మన అందరి లక్ష్యమని ఈగల్ ఫోర్స్ డి.ఎస్.పి నరసింహా రావు పేర్కొన్నారు. మంగళవారం ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహా రావు, ఏసీపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి చదువుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకొని తమ భవిష్యత్తును సుస్థిరంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి సీఐ చేరాలు, ఎస్ఐ దేవేందర్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వెంకన్న, చందు, ప్రజా ప్రతినిధి శివకుమార్, కాంగ్రెస్ 66వ విభాగం అధ్యక్షుడు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, తాళ్ల మధు, గరిగె రాజు, ఆరోగ్య శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం



**పరకాల, మార్చి 10, (ప్రజా జ్యోతి) :** సిపిఎం పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్‌కు పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన సిపిఎం పార్టీ పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలోని సిఎస్ఐ స్కూల్ పక్కన పిడుగుబండ వెళ్లే దారిలో వివిధ కులాలకు చెందిన స్మశాన వాటిక ఉంది వెంటనే రోడ్డు మరియు కరెంట్ పోల్స్ స్తంభాలు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పిడుగు బండ ప్రాంతంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న 15 కుటుంబాలకు వీధిలైట్లు మరియు రోడ్డు నిర్మాణం వాటర్ పైప్ లైన్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శాంతి కుమార్, చేరాలు, బన్నీ, బోట్ల సునీత, చుక్క మానస,మడికొండ రవళి, స్రవంతి,సిపిఎం నాయకులు హేమంత్ పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్‌లను కలిసిన నాగుర్ల





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు తన పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్), బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నాగుర్ల వెంకటేశ్వర్లు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. నాగుర్ల వెంకటేశ్వర్లును కేసీఆర్, కేటీఆర్‌లు శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనమండలి సభ్యుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కల్లపల్లి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుర్ల జన్మదిన వేడుకలు

### పండ్లను పంపిణీ చేసిన ఆరె సంఘం నాయకులు





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10, (ప్రజా జ్యోతి) :** ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా మరియు ఆరె కుల విద్యావంతుల వేదిక సంయుక్త నిర్వహణలో ఆరె సంక్షేమ సంఘం మరియు ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా మంగళవారం రోజు హనుమకొండ లోని వారి నివాసంలో కేక్ కట్ చేసి,పండ్లను పంపిణీ చేసి,నాగుర్ల వెంకన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరె సంఘం నాయకులు పేర్వాల లింగమూర్తి,కొల్లూరి కండే రావు, డాక్టర్ మోటె చిరంజీవి మాట్లాడుతూ ఆపదలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేటువంటి నాయకుడు నాగుర్ల వెంకన్న ఆని, ఉద్యమకారుడిగా అనేకమంది ఉద్యమకారులను ఆదుకున్నటువంటి నేతగా గుర్తింపు పొందాడు.ఆపద కాలంలో పార్టీకి అండగా ఉంటున్నటువంటి ఆర్య సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లును రానున్న రాజ్యసభ ఎన్నికలలో టికెట్ ఇచ్చి రాజ్యసభకు పంపాలని కేసీఆర్, కెటీఆర్ లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొల్లూరి కండె రావు,ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా. మోటె చిరంజీవి,ఆరె సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నాల వాగులో కూలిపోయే దశలో ఉన్న విద్యుత్ స్తంభం



**ఆలేరు మార్చి 10 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయం పక్కన రత్నాల వాగులో విద్యుత్ స్తంభం కూలిపోయే దశలో ఉండి స్థానికులకు భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఇలాంటి పొంచి ఉన్న ప్రమాదాన్ని మున్సిపల్ అధికారులు విద్యుత్ అధికారులు ప్రదేశాన్ని సందర్శించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి ఇలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థులే టీచర్లు వినూత్న కార్యక్రమం

**– ఒకరోజు గురువులైన చిన్నారులు**



**మోత్కూరు మార్చి 10 (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని అనాజిపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒకరోజు టీచర్లుగా మారి సహ విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు, గణితం, ఇంగ్లీష్ వంటి విషయాలను బోధిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. బ్లాక్‌బోర్డు ముందు నిలబడి పాఠాలు చెప్పడం, ప్రశ్నలు అడగడం, సమాధానాలు చెప్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు బోధనపై అవగాహన పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, బిక్షం పర్యవేక్షించారు. విద్యార్థుల బోధన తీరు అందరినీ ఆకట్టుకుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ**



**మునగాల మార్చి 10 (ప్రజాజ్యోతి) :** మునగాల మండలంలోని రేపాల గ్రామ పశువైద్యశాల పరిధిలో ఉన్న గ్రామాలలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి డాక్టర్ బి.మమతా తెలిపారు. ఈ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పశువులను ఈ టీకాల కార్యక్రమానికి తీసుకువచ్చి వ్యాధుల నుంచి రక్షించుకోవాలని సూచించారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి. మమతా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏపీ ప్రమీల, గోపాలమిత్ర శ్రీను, స్థానిక రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి

**– సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



**నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చొరవ కనభరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఎంపీఓ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనీషా, పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము, కాసాని సతీష్ శైలజ,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని వెంకన్న, గడ్డం మల్లేష్ యాదవ్, పందిరి శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఇస్మాయిల్, పల్లపు శ్రీనివాస్,గుండు విజయ రామారావు,కాసాని శివకృష్ణ, దున్న రాజు, శ్రీరాముల శ్రీనివాస్, వేపూరి గవాస్కర్,వీరబాబు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**







**ఆలేరు మార్చి 10 ప్రజా జ్యోతి :** విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవంలో వారు పాల్గొని మాట్లాడుతూ బజరంగ్ యూత్ అంటేనే విద్యార్థులకు నమ్మకమని కొని ఆడారు. సేవా కార్యక్రమాలు విద్యార్థులకు బహుమతిలు అందించడంలో ముందుంది అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్ బహుకరించారు. బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, కౌన్సిలర్లు మౌనిక హరీష్, కళ్యాణి మధు, శివ, పూల నాగయ్య, బజరంగ్ యూత్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**పారిశుద్ధ్య పనులపై ప్రశంసలు – గ్రామ సమస్యలపై సర్పంచ్‌తో చర్చ**





**మునగాల, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగాజిల్లా స్థాయి పంచాయతీ (డీఎల్పిఓ)పార్థసారథి మునగాల గ్రామపంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించిన డీఎల్పిఓ, గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న పనితీరును అభినందించారు. సర్పంచ్ మరియు పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, అవగాహన బోర్డులను పరిశీలించి వాటి ఏర్పాటుపై కితాబు పలికారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం మంచి చర్య అని పేర్కొన్నారు. అనంతరం మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్‌తో సమావేశమై గ్రామంలోని సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు మరియు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, గ్రామ రహదారులు మరియు ఇతర మౌలిక వసతులపై చర్చించి, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఏపీవో శైలజ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, యుగంధర్ రెడ్డి, ఎస్కే గౌస్, అక్కినపల్లి రవి,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. అధికారులు గ్రామంలో జరుగుతున్న పనులను సమీక్షించి వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

# బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్ ప్రారంభం

**నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి :** పీఎం శ్రీ పథకంలో భాగంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్‌ను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కోర్సులో లెవెల్ 1 నుండి లెవెల్ నాలుగు వరకు ఉంటాయని వాటిలో నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చు అన్నారు. పీఎం శ్రీ పథకంలో విద్యార్థులకు ఉపయోగపడే, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఈ కోర్సులపై అవగాహన పెంపొం దించు కొని నైపుణ్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఒకేషనల్ ట్రైనర్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శీతలమాత బొడ్రాయి 8వ వార్షికోత్సవం



**ఘనంగా నాభిశిలా శీతలమాత బొడ్రాయి 8వ వార్షికోత్సవం**



**కోదాడ టౌన్, మార్చి10 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలో నాభిశిలా శీతలమాత (బొడ్రాయి) 8వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు జరిపారు.పట్టణంలోని వివిధ వార్డుల నుంచి ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని జలాభిషేకాలు జరిపి ముడుపులు, కానుకలు, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ, రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘ భవనంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలు రాణిస్తేనే సమాజం సుభిక్షం**



**కోదాడ టౌన్,మార్చి10 (ప్రజా జ్యోతి) :** ప్రతి కుటుంబంలో మహిళలకు సముచిత గౌరవం, గుర్తింపు లభించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని పలువురు మహిళ ప్రజా ప్రతినిధులు, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఉపాధ్యక్షురాలు భ్రమరాంబ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో సమానంగా ముందంజలో ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో సైతం ప్రజా ప్రతినిధులుగా రాణిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని మహిళలు రాణిస్తేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు భూక్య తిరుపతమ్మ, రైతు కూలీల మేస్త్రి పద్మావతి, పారిశుద్ధ్య కార్మికులు ముత్యాలమ్మ, వెంకమ్మలను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి సౌజన్యంతో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబ, శోభారాణి, లక్ష్మీ సామ్రాజ్యం, మాజీ కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి, పద్మ, తిరుపతమ్మ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**ఆలేరు మార్చి 10 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమం బస్టాండు ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్ మరియమ్మ, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, రాజశేఖర్, అనిత, విజయ్ కుమార్, వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, మహేష్, మురళి, వెంకట్ రెడ్డి, మార్కు, కృష్ణ, శివ, అరవిందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి వోల్టేజ్ సమస్య పరిష్కరించాలి

**రాఘవాపురం రైతుల ఆవేదన**



**ఆలేరు మార్చి 10 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో విద్యుత్ లో ఓల్టేజి సమస్య వలన ఇబ్బంది పడుతున్న రైతులకు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని రైతుల తరఫున స్థానిక విద్యుత్ ఏఈ వెంకటేష్ కి వినతి పత్రం అందజేసి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పరదే సంతోష్, మధల నరేష్, మామిడాల పరుశురాం, జావాజీ, ప్రదీప్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి సన్మానం

**సంస్థాన్ నారాయణపురం,**



**మార్చి 10, (ప్రజాజ్యోతి) :** రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డి ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ కలిసి సన్మానించారు. ఏం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నియామక పత్రం అందుకున్న సంగతే తెలిసిందే. మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ సచివాలయంలో వేం నరేందర్ రెడ్డి ని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెంటోత్ బిక్షపతి నాయక్, చిలివేరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు ఇప్పించాలి

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 10, (ప్రజాజ్యోతి) :** పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం అందిస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పశు వైద్యాధికారి బాలకృష్ణతో కలిసి గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ సీజనల్గా వచ్చే ఈ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్గురి శివ, గోపాలమిత్ర శివాజీ, రైతులు గునిగంటి రాజు, ఉప్పల కృష్ణ, మద్ది అజయ్ కుమార్, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## మోట కొండూరు తాసిల్దారుగా రాజేంద్రప్రసాద్

**ఆలేరు మార్చి 10 ప్రజాజ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల నూతన తాసిల్దారుగా రాజేంద్రప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సిసిఎల్ఏ నుండి మోట కొండూరుకు వచ్చారు. మోట కొండూరు తాసిల్దారిగా పని చేసిన నాగ దివ్య హైదరాబాద్‌కు ట్రాన్స్ఫర్ అయింది.



# కాలనీ ప్రజల సమస్యకు చెక్

నూతన డ్రైనేజీ నిర్మించి ప్రారంభించిన సర్పంచ్



మెండోరా: మార్చి /10 (ప్రజా జ్యోతి) మెండోరా మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలకు ఉపశమనం కలిగింది. కాలనీవాసుల సమస్యలను అర్థం చేసుకున్న గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ ముందడుగు వేసి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. కాలనీలో వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండటం, ఇండ్లలో ఉపయోగించే మరుగుదొడ్ల నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడం వల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించి తక్కువ సమయంలో పూర్తి చేయించారు. తాజాగా నిర్మించిన డ్రైనేజీని సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీ నిర్మాణంతో కాలనీలో మురుగు నీరు నిల్వ ఉండకుండా పారిశుధ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, వార్డ్ సభ్యురాలు చేట్పల్లి సౌజన్య, కాలనీవాసులు మహేష్, చంద్రకాంత్, మూర్తి, వెంకటి, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



మెండోరా: మార్చి /10 (ప్రజా జ్యోతి) మెండోరా మండల కేంద్రంలో మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు, విద్యా అవకాశాలు కల్పించేందుకు ఆమె జీవితాంతం పోరాడారని తెలిపారు. బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్, బీసీ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్‌కు ఘన సన్మానం



మెండోరా: మార్చి 10 (ప్రజా జ్యోతి) గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తున్న మెండోరా గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్‌ను రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఘనంగా సన్మానించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మూర్తి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న సర్పంచ్ ప్రమోద్ కుమార్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గుర్రం మహేష్, ఓడ్నాల రాజు, శ్రీనివాస్, వెంకటి, మాకూరి మహేష్ (మాదిగ) తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో ఆధునిక పద్ధతులు

– రైతులకు డీఎస్ఆర్ పై శిక్షణ





మెండోరా: మార్చి 10 (ప్రజా జ్యోతి) మెండోరా రైతు వేదికలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు డీఎస్ఆర్ (డైరెక్ట్ సీడెడ్ రైస్) విధానం ద్వారా వరి విత్తనాలు నేరుగా విత్తే పద్ధతి గురించి వివరించారు. ఈ శిక్షణలో ట్రైనర్ ప్రేమలత మాట్లాడుతూ డీఎస్ఆర్ విధానం ద్వారా వరి సాగు చేస్తే రైతులకు సుమారు రూ. 8,000 నుండి రూ. 10,000 వరకు ఖర్చు తగ్గుతుందని, అలాగే పంట దిగుబడి కూడా పెరిగే అవకాశముందని తెలిపారు. అదేవిధంగా ఎరువుల వినియోగం, దుక్కి మందుల వాడకం, కాంప్లెక్స్ ఎరువులలోని నత్రజని, భాస్వరం శాతం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ రైతులు పర్యావరణాన్ని కాపాడుతూ అధిక దిగుబడులు సాధించేందుకు ఈ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. అవసరమైన మెషినరీలు, సాంకేతిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని, రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ట్రైనర్ ప్రేమలత, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వంశీ కృష్ణ, జేసీఎఫ్ రవి మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సేవల స్మరణ



మెండోరా: మార్చి 10 (ప్రజా జ్యోతి) మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా జూనియర్ కాలేజీలో మంగళవారం సావిత్రిబాయి పూలే గారి వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు సావిత్రిబాయి పూలే గారు మహిళా విద్య అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేశారు. అలాగే సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలే గారితో కలిసి సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన గొప్ప సేవలను వివరించారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి రూరల్, మార్చి 10 (ప్రజా జ్యోతి): కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామ పెద్దలు, సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం మరియు సామాజిక ఐక్యత కోసం పనిచేయాలని సభ్యులు నిర్ణయించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా మారోజి సత్యం చారి, ఉపాధ్యక్షులుగా మారోజి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శ్యాంప్రకాష్ చారి, కోశాధికారిగా సిద్ధ రాములు చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సంఘానికి సలహాదారులుగా పులిమామిడి భాస్కర్ చారి, కందుకూరి వెంకట చారిలను నియమించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరించడంలో, వారి అభివృద్ధికి తోడ్పడటంలో తమ వంతు పాత్ర పోషిస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

## కొత్త డ్రెయిన్ చివర సోక్‌పిట్ పనులకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రతినిధి మార్చి 10. (ప్రజాజ్యోతి) మంగళవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొని పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాచరెడ్డి మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మురికి కాలువలు, వీధుల శుభ్రపరిచే పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలను పరిశీలించారు. అదేవిధంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద కొత్త డ్రెయిన్ చివర సోక్‌పిట్ ఏర్పాటు పనులకు మార్కింగ్ కు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ పనికి సుమారు రూ. 92 వేల వ్యయం అంచనా వేయడం జరిగిందని, గ్రామంలోని అయ్యావారి గుట్టం సమీపంలో ఉన్న పనికిరాని బోర్‌వెల్‌ను మూసివేయడం కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 99 రోజుల ప్రణాళికలో రోజు వారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డిపిఓ మురళీ, డిఎల్పిఓ శ్రీనివాస్, ఎమ్మార్వో, సరళ, ఎంపీడీవో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఆర్టిఐ అడ్వైజర్‌గా నాంపల్లినీ నియమించిన రాష్ట్ర కమిటీ



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 10 కామారెడ్డి జిల్లా కేంద్రంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, బిబిపేట సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ అధ్యక్షులు (కొంగరి) ఎం. నాంపల్లిని, కామారెడ్డి జిల్లా అడ్వైజర్ గా నియమిస్తున్నట్లు, తెలంగాణ (ఆర్టిఐ ) రాష్ట్ర డైరెక్టర్, ఎం. ఏ.సలీం ఈ సందర్భంగా ప్రకటించారు. బిబిపేట ఆర్టిఐ అధ్యక్షులు నాంపల్లి, సమాజానికి చేస్తున్నటువంటి నిస్వార్థ సేవను గుర్తించి, రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. అంతేకాకుండా, సహ చట్టం అవగాహన సదస్సులతో పాటు, ఆన్లైన్ మోసాల పట్ల, బాల కార్మిక నిర్మూలన పై, విద్యాహక్కు చట్టంపై, మూఢనమ్మకాలపై, రాజ్యాంగపరమైనటువంటి, అనేక చట్టాల గూర్చి, అవగాహన కార్యక్రమాల నిర్వహించి, ప్రజలను జాగ్రత్తపరచినందుకు, ఆర్టిఐ రాష్ట్ర కమిటీ వీరిని ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ, తమపై పూర్తి విశ్వాసంతో, జిల్లా అడ్వైజర్ గా నియమించి నందుకు, రాష్ట్ర కమిటీకి, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆర్టిఐ కార్యవర్గాన్ని నియమించి, (ఆర్.టి.ఐ) చట్టం యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను జాగృతం చేసి, ప్రతి ఒక్కరికి చట్టాల ప్రాధాన్యతను తెలియపరుస్తామని, వారన్నారు. ఇట్టి కార్యక్రమంలో, రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఎ.సలీం. మహిళా అడ్వకేట్లు, (ఏ జి పి )షబానా బేగం. లతా రెడ్డి. కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు





రామారెడ్డి మార్చ్ 10 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఈ సన్న పల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. మంగళవారం సందర్భంగా స్వామివారిని భక్తులు తండోపతండాలుగా దర్శించుకున్నారు. తదుపరి మహా అన్నప్రసాధానాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవీఎం గోదాం తనిఖీ

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి మార్చి 10.(ప్రజాజ్యోతి) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ విక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి గోదాంలో భద్రపరిచిన ఈవీఎం యంత్రాల భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు భద్రతా నిబంధనల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాంలో ఉన్న రికార్డులను పరిశీలించి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత అధికారులు నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, ఎమ్మార్వో హిమబిందు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## భయపడ వద్దని చెప్పిన ఎస్ఐ



కమ్మర్ పల్లి మార్చ్ 10,ప్రజా జ్యోతి ఇరాన్--ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో, జీవనోపాధి కోసం ఇజ్రాయిల్ వెళ్లిన కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన కోయల్ కర్ తిరుపతి గాయపడ్డారు. తిరుపతి అక్కడ కేర్‌టేకర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఇరాన్ క్షిపణి దాడి సమయంలో ఆయన తన యజమాని కారును శుభ్రం చేస్తుండగా, పేలుడు ప్రభావంతో క్షిపణి శకలాలు సమీపంలో పడటంతో కారు అద్దాలు పగిలి తిరుపతి కి గొంతు మరియు దవడ వద్ద తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రస్తుతం ఆయన అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన కమ్మర్పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి తిరుపతి కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ధైర్యం చెప్పి వారికి మానసికంగా బలాన్ని ఇచ్చారు.

## ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

– పశువైద్యాధికారి రామ్ చందర్





రామారెడ్డి మార్చ్ 10 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఉన్న పాడి రైతులు వారి పశువుల కొరకు గాలికుంటు వ్యాధి ఈనెల 10 నుండి వచ్చే నెల 09 వరకు మండలంలోని ప్రతీ గ్రామంలో పాడిపశువులకి ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్య అధికారి డా. రామచందర్ తెలిపారు. రామారెడ్డి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హన్మయోల్ల నవీన్, వి ఎల్ ఓ శ్రీనివాస్ రావు , జేబీవో నారాయణ మరియు సిబ్బంది. పాల్గొన్నారు,సుమారు 147 పాడిపశువులకి టీకాలు చేయడం జరిగినది.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 10 బీబీపేట మండలం లోని మల్కాపూర్ గ్రామంలో మంగళవారం రోజున ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫార్మేషన్ రోడ్ పనిని పరిశీలించడం జరిగింది. అలాగే గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేయించడం మరియు బ్లీచింగ్ పౌడర్,సున్నం చల్లడం,శ్రమ దానంలో భాగంగా గ్రామంలోని రోడ్లను శుభ్రం చేయించడం జరిగింది. మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప సర్పంచ్ లక్ష్మీ రవి, వార్డ్ సభ్యులు , ఏ పి ఓ రజినీ,అంగన్వాడీ సూపర్ వైజర్ శోభా,గ్రామ స్థాయిలో గల అధికారులకు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ నాగరాజు, బీబీపేట మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిడిఓ పూర్ణ చంద్రోదయ కుమార్,ఎంపీఓ అబ్బా గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,గ్రామ పెద్దలు పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

## అటవీ శాఖ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి ప్రతినిధి మార్చి 10. (ప్రజాజ్యోతి) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాచారెడ్డి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని సందర్శించారు. అటవీ శాఖలో నిర్వహించే అన్ని కార్యకలాపాలను అటవీ అధికారులు కలెక్టర్ కి ప్రదర్శించగా, గ్రామీణ అటవీ ప్రాంతాల్లో లభ్యమయ్యే స్థానిక వృక్ష జాతులు, అడవి జంతువుల పాదముద్రలు (పగ్ మార్క్స్), మల అవశేషాలు (స్కాట్స్) , ఇతర గుర్తులను వివరించారు. అదేవిధంగా అటవీ శాఖలోని కార్యకలాపాల ఫోటోలు ప్రదర్శించి, అటవీ అగ్నిప్రమాదాలను నియంత్రించడానికి ఉపయోగించే ఫైర్ ఎక్విప్‌మెంట్ , అగ్నిప్రమాదాల నియంత్రణ విధానాలను వివరించారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గ్రామీణ అటవీ ప్రాంతాల్లో అడివి సంరక్షణ, భద్రతకు అటవీ అధికారులు, ప్రజా భాగస్వామ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా అటవీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత లాభాలు చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఉపాధి పథకానికి
## తగిన నిధులు కేటాయించాలి



సిద్ధిపేట అర్బన్ , మార్చి 10 , (ప్రజాజ్యోతి) : గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి పథకానికి తగిన నిధులు కేటాయించి, సంవత్సరానికి వంద రోజుల పని హామీ కొనసాగించడంతో పాటు కూలీలకు వేతనాలు సమయానికి చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.సిద్ధిపేట అర్బన్ మండలం బూర్గుపల్లి , ఏన్సాన్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కర్మచారి చైర్మన్ అఖిల్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమములో అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,బూర్గుపల్లి సర్పంచ్ పద్మ బాలయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలిముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,రాజ బహదూర్ రెడ్డి,పూజల గోపికృష్ణ ,ఎర్ర మహేందర్,చెంది శ్రీనివాస్ ముదిరాజ్,వంశీ,అనిల్ రెడ్డి,రజని,సన తదితరులు పాల్గొన్నారు.

### ఈవిఎం గోదాం
## త్రైమాసిక పరిశీలన చేసిన కలెక్టర్




సిద్ధిపేట అర్బన్ , మార్చి 10 , (ప్రజాజ్యోతి) :సిద్ధిపేట కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి మంగళవారం పరిశీలించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంను నియమావళి ప్రకారం తెరిపించి, సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాలకు చెందిన ఈవిఎం యంత్రాలను భద్రపరిచిన గదుల తలుపులు మరియు సీల్స్‌ను పరిశీలించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం గోదాంలో అన్ని భద్రతా చర్యలు అమల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గోదాం లోపల, బయట ,పరిసర ప్రాంతాలన్నీ సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణలో ఉంటాయని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అనంతరం విజిటర్ రిజిస్టర్‌లో సంతకం చేసి, అందరి సమక్షంలో గోదాం ప్రధాన ద్వారానికి తాళం వేసి సీల్ వేశారు. ఈ కార్యక్రమంలో డీటీ బాలరాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఘనంగా
## స్వయం పరిపాలన దినోత్సవం




సిద్ధిపేట రూరల్ , మార్చి 10 , (ప్రజాజ్యోతి) : సిద్ధిపేటలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, డీఈఓ, ఎంఈఓ, హెడ్‌మాస్టర్‌లుగా బాధ్యతలు స్వీకరించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు టీచర్లుగా మారి తరగతులను నిర్వహిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ తరగతి గదిని నియంత్రించడం ఎంత కష్టమో ఈ రోజు తెలిసిందని, ఇకపై ఉపాధ్యాయులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించబోమని తెలిపారు. విద్యార్థుల భావోద్వేగ వ్యాఖ్యలు ఆచార్య బృందాన్ని కూడా కదిలించాయి. ఈ సందర్భంగా ఉత్తమంగా పాఠాలు బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానాచార్యులు మోతుకు నరేష్ బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు స్టేజ్ ఫియర్ తగ్గించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఆచార్య బృందం పాల్గొన్నారు.

### విఠలాపూర్
## పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

చిన్నకోడూరు, మార్చి 10 , (ప్రజాజ్యోతి) : చిన్నకోడూరు మండలంలోని విఠలాపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల



నిర్వహణ బాధ్యతలను విద్యార్థులే స్వీకరించి ఉపాధ్యాయులుగా మారి తర గతులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు వివిధ బాధ్యతలను చేపట్టారు. డీఈఓగా శ్రీమాన్, ప్రధానోపాధ్యాయులుగా ఆరాధ్య వ్యవహరించగా, ఉపాధ్యాయులుగా అశ్విని, రేఖ, నందిని, ప్రదీప్తి, దివ్య, వీక్ష, మనశ్విని, గణేష్ వర్మ, రిషి వర్ధన్, యశ్వంత్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొని తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తరగతులను నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయుల బాధ్యతలు, కష్టాలు ఏమిటో విద్యార్థులు అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉపాధ్యాయులు రామ్మోహన్, ప్రశాంత్, రత్నమాల, లాస్య పర్యవేక్షించారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు.

# ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు

– శారీరక దృఢత్వానికి క్రీడలు అవసరం

– క్రీడలతో ఒత్తిడి దూరం – జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు










మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 10 : మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఆవిష్కరించి క్రీడా పోటీలకు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడోత్సవాల ప్రారంభానికి ముందు నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించి సిబ్బంది నుంచి వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడు తూ, ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. అదేవిధంగా క్రీడా పోటీలు సిబ్బందిలో ఐక్యత, జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విధుల్లో ఎంత నిబద్ధతతో పనిచేస్తారో, అదే ఉత్సాహంతో క్రీడల్లో కూడా పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కీలకంగా ఉంటాయని చెప్పారు. ఈ క్రీడోత్సవాల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, పరుగుపందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ముగింపు కార్యక్రమంలో బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు మహేష్, రేణుక రెడ్డి, కృష్ణమూర్తి, జాన్ రెడ్డి, వెంకట రాజా గౌడ్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వేసవికాలంలో వడదెబ్బతో మరణం
# సంభవిస్తే.! రూ .4 లక్షలు.. అప్లై ఎలా చేయాలి?

– అవసరం ఉన్న పత్రములు ఏవి. ఎవరికి సమర్పించాలి. ఎలా!









కల్హే ర్.10.మార్చి.ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని ఉదయభానుడు ప్రతాపము చెబుతున్నాడు. వేడిగాలలో వాడగాలుల ద్వారా రకరకాల అనార్థాలు జరగడానికి ఆస్కారం ఉంది ముఖ్యంగా వడదెబ్బ ద్వారా వృద్ధులు పిల్లలు చాలావరకు నష్టాల కావున ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచనలు సహాలాలు పాటించి అత్యవసర ఉంటేనే బయటకు రాగలరని లేనిచో తమ ప్రాణాలను సూర్యప్రతాపానికి గురి అయ్యి ఆరోగ్యాలను పాడు చేసుకోకూడదని తెలియజేస్తున్నారు . ఈ వేసవికాలంలో చాలా ఎండలు ఉంటాయని శాస్త్రజ్ఞులు తెలుపుతున్నారు కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ ఎండవడ దెబ్బ వలన ఎవరికైనా జరగానాన్ని నష్టం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అట్టి వారికి సహాయంగా కొంత సాయం చేయడానికి ముందు వచ్చింది.మార్చి నెల మొదట్లోనే భానుడు భగభగమంటున్నాడు. తెలంగాణలో ఎండలు ఇప్పుడే 40 డిగ్రీలు దాటేస్తుండటంతో జనం బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయిన నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. గతంలో ఇచ్చే రూ. 50 వేల పరిహారాన్ని ఏకంగా రూ. 4 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అసలు ఈ భారీ ఎక్స్‌గ్రేషియాను ఎలా పొందాలి? ఏయే సర్టిఫికెట్లు కావాలి? ఆ వివరాలు మీకోసం.. భారీగా పెరిగిన పరిహారం.. నిరుపేదలకు కొండంత అండ!: ఎండలో ఉపాధి కోసం కష్టపడే కూలీలు, రైతులు వడదెబ్బకు గురై మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర విపత్తు నిర్వహణ చట్టం (స్డమా ) ద్వారా ఈ పరిహారాన్ని పెంచారు. గతంలో ఇచ్చే అరకొర సాయం ఇప్పుడు లక్షల్లోకి మారడం నిజంగా పెద్ద ఊరట. కేవలం 40 డిగ్రీల ఎండలకే అల్లాడిపోతున్నారు.

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో బాగంగా
# ఒక్కరోజు వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్ కోడి గంగారా







కల్హే ర్. 10.మార్చి. ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన కల్హే ర్ లో ఒక రోజున వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఇట్టి శుభ్రం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యొక్క ఆరోగ్యం పై అవగాహన వారికి తమ ఆరోగ్యం పై దుష్ఫలితాలపై యొక్క అవగాహన కలిగించడమే ముఖ్య ఉద్దేశం సోమవారం నిర్వహించిన శిబిరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 6 గురు ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య శిబిరము ఏర్పాటు చేయ నైనదీ. ఈ శిబిరము లో స్త్రీ వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, పంటి వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు.ర మరియు జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ వచ్చి మొత్తం 250 మంది రోగులకు చికిత్స లు . వైద్య శిబిరంలో అందించడం జరిగింది. వైద్య శిబిరాన్ని స్థానిక కల్హే ర్. గ్రామ సర్పంచ్ కోడి గంగారామ్ ప్రారంభించారు. కోడి గంగారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి పల్లె అభివృద్ధి ప్రజల యొక్క ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ప్రతి ఊరు వాడ వంటి ప్రదేశాలలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అందించాలి ఉద్దేశంతో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు తమ యొక్క ఆరోగ్య సేవలను తమ దగ్గరలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలకు గాని కమ్యూనిటీ సెంటర్ల దాన్ని వెళ్లి అత్యుత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ సేవలను వారి యొక్క సూచనలను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఇలాంటి వివరాలు ఎక్కడ నిర్వహిస్తే వాటికి పూర్తి సహాయ సహకారాలు తో సహకరిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ యువ నాయకుడు పెరుమాళ్ళ మహేష్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్ని రకాల సకల సౌకర్యాలతో సహాయ సహకారాలు అందిస్తున్న సిబ్బందికి అభినందించారు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు సంప్రదించగలరని తెలపడం జరిగింది వేసవికాలంలో వడదెబ్బ వాంతులు విరోచనాలు వంటి జరుగుతాయి కావున వెనువెంటనే సమీప ఆసుపత్రులకు సంప్రదించి సరైన చికిత్స తీసుకోగలరు ప్రజలకు గుర్తు చేశారు. ఈ వైద్య శిబిరం డా,జేబ షాహమీన్ వైద్యాది కారి మరియు డా. అనిల్ రెడ్డి సుపరిన్టెండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి ఆరోగ్య శిబిరం లో పీహెచ్ సీ మరియు సీ. ఎహెచ్. సీ.సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచ్ ఉప సర్పంచ్ స్థానిక నాయకులను పుష్పగుచ్ఛం అందించి శాల తో సన్మానం అందించడం జరిగింది. వైద్య శిబిర నిర్వహణ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా స్థానిక నాయకులు గైని దేవిదాస్ భూరుగుల పోచయ్య. వార్డ్ మెంబర్ సుమలత నారాయణ. చంద్రకళట చింటూ. ఊ కాంగ్రెస్ సీనియర్ బాల్ రెడ్డి.నాయకులు మరియు వార్డు సభ్యులు.. ఉన్నత అధికారులు స్థానికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా మాతా అభిషేకం



కొల్చారం (ప్రజాజ్యోతి) రేణుకా ఎల్లమ్మ దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని గౌడ సంఘం సభ్యులు అమ్మ వారిని కోరుకున్నారు. మంగళవారం పుల్లారెడ్డి కాలేజీ వారి ఆధ్వర్యంలో శ్రీ రేణుకా మాతా ఆలయంలో మహేష్ అప్ప మంత్రోత్సహారణల చే అభిషేకం ,అర్చన అలం కరణ ,పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యులు హాజరై తిర్థ ప్రసాదాలు స్వీకరించి మాతా కృపకు పాత్రులయ్యారు. పూజలో శివ కుమార్ గౌడ్, కిరణ్ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### పల్లెలో 'వనగండ్ల కట్టు'
## సాగు రక్షణకు శ్రీకారం





నర్సాపూర్/శివంపేట (ప్రజాజ్యోతి) పంటల రక్షణే ధ్యేయంగా పిల్లుట్ల గ్రామంలో గ్రామస్తులు ఐకమత్యం చాటారు. మంగళవారం గ్రామ సర్పంచ్ మురళి గౌడ్, ఉప సర్పంచ్ స్వామి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, రైతులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో సాగు పనులకు ఆటంకం కలగకుండా, పశువుల వల్ల పంట నష్టం జరగకుండా ఉండేందుకు పూర్వీకుల ఆచారమైన 'వనగండ్ల కట్టు'ను అమలు చేయాలని అందరి అభిప్రాయం మేరకు నిర్ణయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రైతులందరూ ఏకగ్రీవంగా వనగండ్ల కట్టు ద్వారా పంట పొలాలకు రక్షణ కల్పించడంతో పాటు, సాగు విధానాన్ని కొనసాగించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ఫూలేకు ఘనంగా నివాళి

మాసనపల్లి సర్పంచ్ సాయిలు



కల్హే ర్. 10.మార్చి.ప్రజా జ్యోతి. కల్హేర్ మండలం మాసాన్ పల్లిలో సావిత్రిబాయి ఫూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయిలు మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం సావిత్రిబాయి చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. సమాజ మార్పునకు ఆమె ఒక గొప్ప బాట వేసారని కొనియాడారు. అలాగే మండల కేంద్రంలోని పలు గ్రామాలలో మహాతల్లి పూజనీయురాలు చదువు మహిళ కొరకు కృషి చేసిన మహిళ ఉత్తమరాలు యొక్క వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో తదితర గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించారు.మాసనపల్లి ఉపసర్పంచ్ చిన్నవెంకటి, దిలీప్ కుమార్, కిష్టాగౌడ్. పలు ప్రజా సంఘాలు ప్రజలు వక్తలు లు పాల్గొన్నారు.

### పశువులకు
## గాలి కుంట వ్యాధి నిరోధక టికా

నంగునూర్ మార్చి10 (ప్రజా జ్యోతి):- మండల పరిధిలోని బద్దిపడగ గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



పశువులకు వేయడం జరిగిందని మండల పశు వైద్య అధికారి ప్రశాంత్ రెడ్డి తెలిపారు పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఈరోజు టీకాలు వేయడం జరిగిందని బద్దిపడగ గ్రామంలో 23 గోజాతి పశువులకు 196 గేద జాతి పశువులకు ఉచిత టీకాలు వేయడం జరిగిందన్నారు సర్పంచ్ మంద లక్ష్మి రాజు లతోపాటు వైద్య సిబ్బంది పాషా ఎల్ ఎస్ ఏ అజిత్ ఎల్ ఎస్ ఏ నరేష్ వి ఏ రాజ్ కుమార్ ఎల్ఎస్ఎ కనకరాజు నరేష్ రవి శ్రీకాంత్ యాదగిరి అటెండర్ నరేష్ ఉషయ్య గోపాలమిత్ర లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# మహిళల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి

## కలెక్టర్ దీపక్ తివారి





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 10(ప్రజా జ్యోతి):** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ--మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని "లాభం కోసం ఇవ్వండి" అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. మహిళలకు గౌరవం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల అభివృద్ధితోనే సమాజం బలపడుతుందని పేర్కొన్నారు. లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని అన్నారు. ఆడపిల్లలు, మగపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు విద్యతో అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు వెళ్తున్నారని, ముఖ్యంగా క్రీడలు, పరిపాలన వంటి రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని అభినందించారు. మహిళల కోసం పోషన్ అభియాన్, మహిళా శక్తి వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పాఠశాలల వరకు మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముందు కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. కంటి, గుండె, చర్మ వ్యాధుల నిపుణులతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు తెలుసుకుని అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ సమాన అవకాశాలు కలిగిన సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. నేటి మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ పురోగతికి తోడ్పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులను, క్రీడల్లో విజయం సాధించిన ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా వైద్యాధికారి స్వర్ణ కుమారి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, డిపిఆర్ఓ చెన్నమ్మ, మెప్మా పీడీ రవికుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి సత్తార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అర్త సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బొండాడా గ్రూప్..

**మహిళల నాయకత్వం, ఆత్మవిశ్వాసంపై ప్రేరణాత్మక సందేశాలు..**






**కాప్రా సర్కిల్, మార్చి 10 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బొండాడా గ్రూప్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. మహిళల శక్తి, నాయకత్వం, ధైర్యం, సహనాన్ని గౌరవిస్తూ ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీఐడీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పరిమళ హనా నూతన్, ఐపీఎస్ హాజరై ప్రసంగించారు.

**ధైర్యం, పట్టుదలతో సవాళ్లను ఎదుర్కోవాలి.. :**

ఈ సందర్భంగా పరిమళ హనా నూతన్ మాట్లాడుతూ మహిళలు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. అన్యాయం జరిగితే మౌనం వహించకుండా తమ విలువలు, లక్ష్యాలపై నిలబడాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలు తమ సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగితే అన్ని అడ్డంకులను అధిగమించగలరని తెలిపారు.

**మహిళల కృషికి ప్రతిరోజూ గౌరవం అవసరం.. :**

బొండాడా గ్రూప్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొండాడా రాఘవేంద్రరావు మాట్లాడుతూ మహిళల కృషిని ఒక రోజు మాత్రమే కాకుండా ప్రతిరోజూ గుర్తించి గౌరవించాలని అన్నారు. సమాజం మరియు సంస్థల అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

**ఉద్యోగం--వ్యక్తిగత జీవితంలో సమతుల్యత అవసరం.. :**

బొండాడా ఫౌండేషన్ చైర్‌పర్సన్ బొండాడా నీలిమ మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ బాధ్యతలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యంగా నిర్వహించుకోవడం ముఖ్యమని తెలిపారు. మానసిక ప్రశాంతత, ఆత్మనిగ్రహం, సమతుల్యతతో మహిళలు ఆధునిక జీవనశైలిలో విజయవంతంగా ముందుకు సాగగలరని అన్నారు.

**సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం.. :**

ఈ కార్యక్రమంలో రియర్ అడ్మిరల్ (రిటైర్డ్) ఆర్. శ్రీనివాస్, సీఈఓ మరియు సత్యనారాయణ బరటం, సీఎఫ్ఓ & డైరెక్టర్ పాల్గొని మాట్లాడారు. మహిళలు బలమైన కార్యాలయాలు, సమాజాల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. మహిళలు ఎదగడానికి, నాయకత్వం వహించడానికి సంస్థలు అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.

**మహిళా సాధనలను గుర్తించిన వేదిక :**

ఈ కార్యక్రమం ద్వారా సంస్థ ఉద్యోగులు ఒకే వేదికపై చేరి మహిళల సాధనలను గౌరవించారు. మహిళా సాధికారత, లింగ సమానత్వానికి బొండాడా గ్రూప్ కట్టుబడి ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. బొండాడా ఇంజినీరింగ్ లిమిటెడ్ గురించి 2012లో స్థాపించబడిన బొండాడా ఇంజినీరింగ్ లిమిటెడ్ దేశంలోని విశ్వసనీయ మౌలిక వసతుల సంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందింది. పునరుత్పాదక శక్తి, టెలికాం, రైల్వే రంగాలలో సంస్థ సేవలు అందిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా దేశవ్యాప్తంగా సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. సమయపాలన, ఖర్చు నియంత్రణ, వినియోగదారుల సంతృప్తిని లక్ష్యంగా చేసుకుని సంస్థ ముందుకు సాగుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆధునిక తయారీ సదుపాయాలతో సంస్థ సేవలను విస్తరిస్తూ ఈపీసీ మరియు ఓ అండ్ ఎం సేవలలో కొత్త ప్రమాణాలు సృష్టిస్తోంది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందాలి





**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతున్నారా అని వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి రోజూ వచ్చే ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్ల సంఖ్య, గర్భిణీ స్త్రీలు చెకప్ కోసం వచ్చే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని పరీక్షలు అందుబాటులో ఉండాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి నెల జరిగే డెలివరీల వివరాలను తెలుసుకుని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మందుల అందుబాటు వంటి అంశాలను కూడా పరిశీలించి, రోగులకు సమయానికి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, ఎన్‌సిడీ స్క్రీనింగ్ రికార్డులు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, వార్డులు, మందుల గదులను తనిఖీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న సఖి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రజని తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ శిక్షణ తరగతులు బహిష్కరణ

**– చాలీచాలని మధ్యాహ్న భోజనం – వార్డ్ మెంబర్స్ ఉప సర్పంచ్ ఆందోళన**





**బషీరాబాద్ మార్చి 10 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికల నిర్వహిస్తున్న ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్స్ సంబంధించిన ఐదు రోజుల శిక్షణ తరగతులలో రెండవ రోజు ఉద్రిక్తత నెలకొంది శిక్షణకు హాజరైన ప్రజాప్రతినిధులు మధ్యాహ్న భోజనం సరిపడ ఏర్పాటు చేయకపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని 39 గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్స్ ఉపసర్పంచ్ సుమారు 60 మంది శిక్షణకు హాజరయ్యారు. అయితే వారికి ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం చాలీచాలని ఉండడంతో వారు ఆగ్రహ వ్యక్తం చేశారు సరియైన ఏర్పాట్లు చేయకుండా ఈ కార్యక్రమం నిర్వహించడం సరికాదని వారు నిర్వాహకులను ప్రశ్నించారు. ఈ సందర్భంలో కొంతసేపు ఆందోళన వ్యక్తం చేసిన సర్పంచులు వాడు మెంబర్స్ సమస్య పరిష్కారం కావాలని డిమాండ్ చేశారు. సరియైన భోజనం ఏర్పాట్లు చేయకపోతే శిక్షణ తరగతులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. దామర్ చెడ్ ఉపసర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ ఉదయము 10 గంటలకు వచ్చాము సరియైన సౌకర్యాలు లేకపోతే శిక్షణ తరగతులు ఎందుకు ఏర్పాటు చేశారు. 39 గ్రామ పంచాయతీల నుంచి 312 మంది ఉండగా రెండవ రోజు సుమారు 60 నుంచి 70 మంది హాజరైనారు వీరికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయకపోతే మూడు సెంటర్లు ఏర్పాటు చేసి 312 మంది వస్తే ఇంకేమీ భోజనాలు ఏర్పాటు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తే తప్పకుండా బహిష్కరిస్తామని అన్నారు. క్యాద్గిర ఉప సర్పంచ్ కాశీంపాష మాట్లాడుతూ పలు గ్రామాల నుంచి వచ్చిన వార్డ్ మెంబెర్స్ ఉప సర్పంచ్లు దూర ప్రాంతాల నుంచి వచ్చినారు కొందరు భోజనాలు చేశారు మరికొందరు కొందరు భోజనాలు చేయలేకపోయారు ఈ విధంగా అయితే శిక్షణ తరగతులకు రాలేకపోతారు ఇకముందు ఈ విధంగా జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నామని అన్నారు. ఎంపీడీవో సంపత్ కుమార్ మాట్లాడుతూ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమానికి సమయపాలనతో వచ్చి వారు సంతకాలు చేసినట్లయితే దాని ప్రకారంగా మధ్యాహ్న భోజనాలకు సంఖ్యను బట్టి ఆర్డర్ ఇవ్వడం జరుగుతుంది, రెండవ రోజు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనంలో కొద్దిగా అవకతవకలు జరిగాయి వాస్తవమే ఇకముందు ఈ విధంగా జరగకుండా చూస్తామని అన్నారు. మండలంలో కొందరు ఉద్యోగస్తులు సమయపాలన పాటించకుండా 2:30 ట్రైన్ కు వెళ్ళిపోవడం జరుగుతుంది ఇదేవిధంగాజరిగితే వారిపై పైఅధికారులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో అన్నారు.

# విద్యార్థుల సమూహానికి స్ఫూర్తినిచ్చిన అవగాహన సదస్సు

- కేజీఆర్ ఐటీఎం కళాశాలలో ఆరోగ్య చైతన్యం
- పీసీఓడీపై డాక్టర్ సప్నా జీ వివరణ, విద్యార్థులకు మార్గదర్శక సందేశాలు







**హైదరాబాద్, మార్చి 10, (ప్రజా జ్యోతి) :** విద్యార్థులలో విద్యా చైతన్యంతో పాటు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో కేజీఆర్ ఐటీఎం కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో కళాశాల పరిచయ వీడియోను ప్రదర్శించి సంస్థ స్థాపన నుండి ఇప్పటివరకు సాధించిన విద్యా విజయాలు, విద్యార్థుల ప్రతిభ, పరిశోధన కార్యక్రమాలు మరియు సమాజ సేవలో కళాశాల పాత్రను వివరించారు. ఈ వీడియో ప్రదర్శన అనంతరం సభలో ఉన్న అతిథులు కళాశాల అభివృద్ధిని అభినందించారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఫార్మసీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణకు చైర్మన్ డాక్టర్ కె. గోవింద రెడ్డి మరియు కేజీఆర్ ఐటీఎం డైరెక్టర్ డాక్టర్ పి. వి. రమణ శుభాకాంక్షలను తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందిపుచ్చుకొని ఆరోగ్య పరిరక్షణతో పాటు తమ భవిష్యత్తును సమగ్రంగా రూపుదిద్దుకోవాలని వారు సూచించిన సందేశాన్ని ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజానికి ఉపయోగపడే విలువలను అలవరచుకునేందుకు అత్యంత ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలను పాటిస్తూ ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని ఆయన సూచించారు. యువతలో విద్యతో పాటు ఆరోగ్య చైతన్యం కూడా సమానంగా అవసరమని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే వ్యక్తి తన లక్ష్యాలను సాఫల్యంగా సాధించగలడని ఆయన వివరించారు. తదుపరి ప్రధాన అతిథి డాక్టర్ సప్నా జీ విద్యార్థుల సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యంగా యువతిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పీసీఓడీ అనే హార్మోన్ల అసమతుల్యత వల్ల కలిగే సమస్య గురించి ఆమె సమగ్రంగా వివరించారు. ఆధునిక జీవనశైలిలో మార్పులు, అసమయ ఆహారం, వ్యాయామం లేకపోవడం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల యువతిలో ఈ సమస్య పెరుగుతోందని ఆమె పేర్కొన్నారు. పీసీఓడీ సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని ఆమె హెచ్చరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సమయానికి నిద్రపోవడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చని ఆమె సూచించారు. ముఖ్యంగా యువతులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించి శరీరంలో వచ్చే మార్పులను గుర్తించి సమయానికి వైద్య సలహా తీసుకోవాలని ఆమె తెలియజేశారు. ఆమె ప్రసంగం విద్యార్థులలో ఆరోగ్యంపై చైతన్యాన్ని పెంపొందిస్తూ ఎంతో ప్రభావాన్ని చూపింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను కళాశాల తరఫున ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో గౌరవించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి కార్యక్రమంలో గౌరవ అతిథిని సభా వేదికపైకి ఆహ్వానిస్తూ మరోసారి కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఫార్మసీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్ సభను ఉద్దేశించి మాట్లాడాలని కోరగా గౌరవ అతిథి మిస్ సుమన్ కుమారి విద్యార్థుల సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో లక్ష్యసాధన ఎంత ముఖ్యమో వివరించారు.

విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో కూడిన కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించగలరని ఆమె ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి దోహదపడే శక్తిగా మారాలని ఆమె సూచించారు. యువత తమలోని ప్రతిభను గుర్తించి దానిని సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని ఆమె తెలిపారు. సమాజంలో మంచి విలువలు కలిగిన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ గంప సభకు ముగింపు వ్యాఖ్యలు చేస్తూ విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అతిథులను మరొక్కసారి సత్కరించి అందరూ కలిసి సమూహ ఛాయాచిత్రం తీసుకున్నారు. చివరగా కళాశాల బృందం సమక్షంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో ముగించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో విద్యా చైతన్యంతో పాటు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మహిళల సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్**



**పరిగి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పరిగి ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించడం ద్వారా మహిళలకు ఆర్థికంగా బలోపేతం కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న పథకాలలో మహాలక్ష్మి పథకం ముఖ్యమైనదని, ఈ పథకం నేటికీ విస్తృత ప్రజాదరణ పొందుతూ మంచి ఫలితాలను అందిస్తోందని అన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె తెలిపారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా ప్రదర్శిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం కృష్ణమూర్తి, సోమ్లా నాయక్, మధుసూదన్, విజయతో పాటు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీరా కేఫే భవనం లీజుకు టెండర్లు ఆహ్వానం

**– జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ వద్ద ఉన్న నీరా కేఫే భవనం (నీరా ప్రాసెసింగ్ యూనిట్, బ్యాంక్వెట్ హాల్, 7 వాణిజ్య దుకాణాలు)ను లీజుకు ఇవ్వడానికి తెలంగాణ టాడీ ట్యాపర్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ టెండర్లు ఆహ్వానించినట్లు వికారాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు. వికారాబాద్ జిల్లాలో గౌడ వృత్తికి చెందిన సంఘాలు, 01-01-2026 నాటికి ఎక్సైజ్ శాఖలో నమోదు అయి క్రియాశీలంగా ఉన్న సంఘాలు టెండర్ ప్రక్రియలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల సంఘాలు 09-03-2026 ఉదయం 10.30 గంటల నుండి 18-03-2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా బిడ్లు దాఖలు చేయవచ్చు. సాంకేతిక బిడ్లు 20-03-2026 ఉదయం 10.30 గంటలకు, ఆర్థిక బిడ్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు తెరవబడతాయి. పూర్తి వివరాలు www.tgttcfc.com వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# అతిథి గృహానికి మోక్షము

- త్వరలోనే ఆతిథ్యమియ నున్న ఇన్స్పెక్షన్ బంగ్లా
- తాండూర్‌కు పూర్వవైభవం తీసుకురానున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- వేగవంతంగా కొనసాగుతున్న అతిథి గృహం పనులు



**తాండూరు మార్చ్ 10 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణంలోనే అత్యంత పేరుగాంచిన ఇన్స్పెక్షన్ బంగ్లా (అతిథి గృహం) అతిథులకు త్వరలోనే ఆతిథ్యమియనున్నది. 2016లో అప్పటి ప్రభుత్వం రూ.1కోటి 53 లక్షల నిధులతో పునర్ నిర్మించేందుకు పనులు ప్రారంభించిన కొద్ది రోజులకే అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో పనులు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో శిథిలవస్థ స్థితికి చేరుకుంది. ప్రస్తుత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరు కు తలమానికగా ఉన్న ఇన్స్పెక్షన్ బంగ్లాను (అతిథి గృహాన్ని) పూర్తిచేసే విదంగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఏ పని తలపెట్టిన దానిని పూర్తిచేసే వరకు నిద్రపోని నాయకుడిగా ముందుకు వెళుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఒకప్పుడు ఈ బంగ్లాలో ఎమ్మెల్యే మంత్రులు, జిల్లాస్థాయి అధికారులు రాత్రి వేళ కూడా బస చేసిన సందర్భాలు అనేకము ఉన్నాయి. అంతటి పేరుగాంచిన ఆ బంగ్లాకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం కంకణం కట్టుకున్నట్లు నిర్మాణం పనులు కొనసాగేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి. అతి త్వరలోనే అతిథులకు ఆతిథ్యం ఇయ్యనునట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇంత చరిత్ర కలిగిన ఈ బంగ్లా శిథిలవస్తుకు చేరి చూడడానికి కూడా ఇష్టపడని విధంగా మారిన ఆ బంగ్లా కొత్త అంగులాలతో ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

# పుట్టినరోజున మల్లన్న గుడికి రూ.51 వేల విరాళం



**చేవెళ్ల మార్చి 10 (ప్రజా జ్యోతి):** పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో గుర్తుండేలా చేసుకున్నారు చేవెళ్ల వాస్తవ్యుడు ఒగ్గు లక్ష్మయ్య కుమారుడు ఒగ్గు ప్రభాకర్. తన పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మల్లన్న స్వామి ఆలయానికి రూ.51,000 నగదు విరాళంగా అందజేశారు. భక్తి భావంతో మల్లన్న స్వామిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి కోసం ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఒగ్గు ప్రభాకర్‌ను అభినందించారు. భక్తులు ఆలయాల పట్ల భక్తి, శ్రద్ధతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. మల్లన్న స్వామి దివ్య కటాక్షం ఆయనతో పాటు కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి మరింతగా జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు సత్యం, టేకులపల్లి మల్లేష్, గణేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ హనుమాన్ విగ్రహ నిర్మాణానికి 1,11,111 విరాళం..



**కాప్రా, మార్చ్ 10 (ప్రజా జ్యోతి):** కుషాయిగూడలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ విగ్రహ నిర్మాణానికి కాప్రా కాపు కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నాయకుడు జి.వి.ఎన్ రావు తమ వంతు సహాయంగా ?1,11,111 విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని మంగళవారం జరిగిన కార్యక్రమంలో నిర్వాహకుడు చల్లా ప్రభాకర్ కు అందించారు. ఈ సందర్భంగా జి.వి.ఎన్ రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కుషాయిగూడలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ విగ్రహం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. దేవాలయాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్ ముదిరాజు, కృష్ణవేణి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డి ఆర్ డి ఓ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం...

కరీంనగర్ బ్యూరో, మార్చి 10( ప్రజా జ్యోతి )
కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ డిఆర్డిఓ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డి ఆర్ డి ఓ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ




శిబిరంలో సుమారు 150 మందికి నిపుణులైన వైద్యులు సేవలందించారు. సాధారణ ఆరోగ్య సమస్యలపై సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో వంటి కీలక పరీక్షలు నిర్వహించి తక్షణ నిర్ధారణ చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ, డి ఆర్ డి ఓ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పండుగలు, సెలవులు అనే తేడా లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ అధికారులు శ్రీధర్, లింగమూర్తి, ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ నయన, డైటిసియన్ మమత, ఫిజియోథెరపిస్ట్ అనిల్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, మార్చి 10 (ప్రజాజ్యోతి )
జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు



ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ లక్ష్మి కిరణ్ ఆర్డీవో కె. మహేశ్వర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేనీ శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి దేవిశెట్టి నవీన్ కుమార్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెళ్ళి రవీందర్ బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

రాయికల్, మార్చి 10 (ప్రజా జ్యోతి)
ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సర్పంచి తలారి నాగమణి అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్



ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిన్నతనం క్రమశిక్షణ అలవార్చుకోవాలని సూచించారు.బాగా ఎక్కువ మార్కులు సాధించి... మండల టాపర్లు గా నిలువాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఎఎపిసి చైర్మన్ శ్యామల,నాయకులు తలారి రాజేష్,వేముల మధు, కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం,కొండూరి రజనీకాంత్, రాపర్తి నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి'

కథలాపూర్, మార్చి 10 :
రైతులు విధిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారులు డాక్టర్ అంకం శ్రీనివాస్, దివ్యశ్రీ కోరారు. మంగళవారం మండల పరిధిలోని తాండ్రియాల, దుంపేట గ్రామాల్లో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచులు జంగ శివాని రంజిత్, మల్యాల రమేష్ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. పశు వైద్యాధికారులు మాట్లాడుతూ పశు



పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని గాలికుంటూ వ్యాధి టీకాలను ఏప్రిల్ 9 వరకు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్లు అంకం శ్రీనివాస్, పోరండ్ల దివ్యశ్రీ, సిబంది అక్తర్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

రాయికల్, మార్చి 10 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి – ఇటిక్యాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి, పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం కోసం పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మండలంలోని ఇటిక్యాల గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి కేంద్రం మరియు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనాల పనులను పరిశీలించారు. చేపడుతున్న నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరిత గతిన ఆరోగ్య, విద్యా సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య మరియు పోషకాహార సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సమయపాలనతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ చైర్మన్, స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## మురికి కాలువ నిర్మాణానికి శ్రీకారం-పనులను పర్యవేక్షించిన కౌన్సిలర్. కొక్కుల రాజు.

వేములవాడ,మార్చి,10:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలోని 25వ వార్డు సాయిబాబా దేవాలయానికి వెళ్లే మార్గంలో ఏళ్లుగా కొనసాగుతున్న మురికి నీటి సమస్యకు పరిష్కారం దొరికింది. అక్కడ మురికి కాలువ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు.
కాలనీలోని ఓపెన్ ప్లాట్ యజమానులు గత పాలకవర్గం సమయంలో మురికి కాలువ నిర్మాణానికి అనుమతి ఒప్పుకోకపోవడంతో సమస్య చాలా కాలంగా కొనసాగుతోంది. పరిసర ఇళ్ల నుండి వచ్చే మురికి నీరు రోడ్డుపై చేరడంతో ప్రాంతం అంతా దుర్వాసనతో నిండిపోయి, దోమల సమస్య కూడా ఎక్కువైంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యపై స్థానిక కౌన్సిలర్ బాలకృష్ణ రాజు దృష్టి సారించి, ఓపెన్ ప్లాట్ యజమానులతో పలుమార్లు చర్చలు జరిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మురికి కాలువ నిర్మాణం తప్పనిసరి అని వారికి వివరించి సమన్వయం చేశారు.దీంతో మంగళవారం మురికి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్న తమకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ బాలకృష్ణ రాజు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు చేపట్టడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా సమాచారం అందిస్తే వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్,కొక్కుల.రాజు తెలిపారు.



## పాఠశాల కోసం పాదయాత్ర.... కవిత్వంలో భావయాత్ర....

### సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సి ఆర్ పి .... అంగాల శ్రీ వాణి సేవలకు అభినందనలు....

ద్రావిడ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సమగ్ర శిక్ష అభియాన్ కీలకపాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తక్కువ వేతనాలతోనే ఎక్కువ అంకితభావంతో సేవలందిస్తున్నారు అలాంటి మహిళా పనుల్లో ఒకరు అంగాల శ్రీవాణి క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సిఆర్పి గా బాధ్యతలు నెరవేరుస్తున్న ఆమె గత 13 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలందిస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక పాఠశాలకు వెళ్లి అక్కడ అవసరాలను తెలుసుకొని ఉపాధ్యాయులు పాఠశాలకు రాని పాఠశాలలు సేవలందిస్తూ అక్కడికి అక్కడితో ఆగిపోక ఉపాధ్యాయుడు రాని పాఠశాల విద్యార్థులకు తానే పాఠాలు బోధిస్తూ విద్యార్థులు



అంతరాయం రాకుండా చూసుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న కృషి నిజంగా ప్రశంసనీయం .. .కవిత్వంలో సామాజిక భావాలు .... విద్యా సేవతో పాటు అంగాల శ్రీవాణి సాహిత్య రంగంలో కూడా తన ప్రతిభను చాటుకుంటున్న వర్ధమాన కవయిత్రిగా ఎదుగుతూ తన యదార్థ భావాలను వ్యక్తపరిచే కవితలను రచిస్తున్నారు ఆభరణాలు ఆటవిడుపుగా అక్షర జ్ఞానం నిరంతరం వెలుగు నింపే అఖండ జ్యోతిగా నేతన్న మీద ,యాదవ సంఘం పైన స్వర్ణకారుల పైన వడ్రంగుల పైన గీత కార్మికుల పైన చేతులు వృత్తులపైన తన భావ కవిత్వాన్ని అందించారు. భూదేవి ఓర్పు సహనం గా ఉన్న ఆ మహిళా మనికి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి .ఎన్నో అవార్డుల పంట పండాలి అమ్మ మహిళా మణి వందనం అభివందనం.

## చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం రూపు రేఖలు మారనున్నాయా?

చొప్పదండి, మార్చి10 (ప్రజా జ్యోతి):
చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం రూపురేఖలు మారనున్నాయా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది రాజకీయ వర్గాల్లో. 2028లో జరగబోయే నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ లో భాగంగా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం ముక్కలు ముక్కలుగా విడిపోనున్నట్లు తెలుస్తోంది. చొప్పదండి, రామడుగు, గంగాధర, కరీంనగర్ రూరల్ నియోజకవర్గం లో, బోయినపల్లి, సిరిసిల్ల నియోజకవర్గం లో, మల్యాల, కొడిమ్యాల, జగిత్యాల నియోజకవర్గం లో విలీనం కానునట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చొప్పదండి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. 1957లో ఏర్పడ్డ ఈ నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి అభ్యర్థులు గెలుపొందారు. అయితే ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచినవారు రెండవసారి విజయం సాధించలేదు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటుందో ఆ పార్టీకి భిన్నంగా ఇక్కడ ఎమ్మెల్యేని ప్రజలు గెలిపిస్తుంటారు. తర్వాత తర్వాత ఎన్నికల్లో ప్రజల వైఖరి మారినప్పటికీ నియోజకవర్గ చరిత్రలో ఒక్క న్యాలకొండ రామకిషన్ రావు మాత్రమే మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ కొట్టి మంత్రి వర్యులయ్యారు. పర్యావరణ అటవీ శాఖ మంత్రిగా పనిచేశారు. ఒక్క రామకృష్ణ రావు మినహా ఎవరు కూడా రెండోసారి విజయం సాధించలేదు. 1957లో ఈ నియోజకవర్గం ఏర్పడింది. తొలి ఎమ్మెల్యేగా చెన్నమనేని రాజేశ్వరరావు( పిడిఎఫ్) నుండి గెలుపొందారు. 1962 లో బండారి రాములు (కాంగ్రెస్), 1978లో నేలకొండ శ్రీపతిరావు( కాంగ్రెస్) గెలుపొందారు. కాగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983లో గుర్రం మాధవరెడ్డి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. అనంతరం 1985లో, 1989లో, 1994 లో న్యాలకొండ రామ్ కిషన్ రావు వరుసగా విజయం సాధించి అటవీ పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1999లో కోడూరు సత్యనారాయణ గౌడ్(కాంగ్రెస్) విజయం సాధించారు. అప్పటికి ఆయన రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయారు. మూడోసారి పోటీ చేసి విజయం సాధించారు. 2004లో సాన మారుతి (టీడీపీ) గెలుపొందగా, 2009లో సుద్దాల దేవయ్య (టిడిపి) విజయం సాధించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరగగా తొలిసారి 2014 ఎన్నికలలో టిఆర్ఎస్ తరఫున బొడిగె శోభ గెలిచారు. 2018 లో అదే టిఆర్ఎస్ తరఫున సుంకే రవిశంకర్ గెలుపొందగా, 2023లో మేడిపల్లి సత్యం(కాంగ్రెస్) విజయం సాధించారు. ఎంతో కష్టపడి ఎమ్మెల్యేగా గెలిచిన మేడిపల్లి సత్యం తాజాగా నియోజకవర్గంపై పట్టు సాధించారు. తాగు, సాగునీటి సమస్యలపై అనేక అభివృద్ధి పనులపై తగిన అవగాహన కలిగి ఉన్నారు. నియోజకవర్గాన్ని తగిన విధంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాత్రి, పగలు కష్టపడుతున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడు గుర్రాలుగా పరిగెత్తిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తనకున్న సాన్నిహిత్యాన్ని నియోజకవర్గం అభివృద్ధికి వినియోగిస్తున్నారు. అవసరమైన నిధులు మంజూరు చేయించడంలో కృతకృత్యులు అవుతున్నారు. నియోజకవర్గంలో ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారు. ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా అక్కడ ప్రత్యక్షమై వారిని ఓదార్చి కొండంత అండగా నిలుస్తున్నారు. మొత్తం మీద నియోజక వర్గానికి పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు నిర్వహించినా మరోసారి మేడిపల్లి సత్యం విజయం సాధించడం ఖాయమని అప్పట్లో ఒక సర్వే కూడా తెలిపింది. మరి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మేడిపల్లి సత్యం కు మరోసారి అవకాశం లభిస్తుందా అన్న ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నియోజకవర్గం స్వరూపం మారితే మేడిపల్లి రాజకీయ భవిష్యత్తు ఏమిటన్న చర్చలు నడుస్తున్నాయి. ఏది ఏమైనా ఒక డైనమిక్ ఎమ్మెల్యేకు నియోజకవర్గంలో మరోసారి పోటీ చేసే అవకాశం లభిస్తుందా, అసలు నియోజకవర్గం రూపురేఖలు మారుతాయా, లేక యధావిధిగా ఉంటుందా తదితర ప్రశ్నలన్నింటికీ కాలం సమాధానం చెప్పే వరకు వేచి చూడాల్సిందే.

## విజయ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన "చేయూత"

చొప్పదండి, మార్చి 10 (ప్రజా జ్యోతి):
చొప్పదండికి చెందిన గుండేటి విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా కుటుంబాన్ని పరామర్శించిన చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రూ.5,500 ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. యువకుడు అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఇలాంటి కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కుటుంబానికి కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## పురపాలక సంఘం చైర్మన్ కి ఘన సన్మానం

రాయికల్, మార్చి 10 (ప్రజా జ్యోతి)
వందేమాతరం యూత్ రాయికల్ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ ను మరియు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



మరియు యువత మంచి సేవల కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ,రాకేష్ నాయక్,పుర్రె శ్రీధర్, ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, యూత్ సభ్యులు లింగంపెల్లి శంకర్,చింత కుంట రాజేష్ , చిలుక సత్యానంద్ ,బద్దిన పెల్లి ప్రశాంత్,కుంచాలు ప్రవీణ్ ఆడేపు మనోజ్ భీమానాతి రాజు,మిట్టపల్లి శ్రీనాథ్,వాసాలరాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఏఓ ఆకస్మిక దాడులు

కథలాపూర్, మార్చి 10(ప్రజాజ్యోతి):
మండలంలోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారి యోగిత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకుంట రేణుక ఫర్టిలైజర్, సిరికొండలో దుర్గా ఫర్టిలైజర్ దుకాణంలో నిల్వ ఉంచిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులు, బిల్లులు, లైసెన్స్ పత్రాలను పరిశీలించారు. దుర్గా ఫర్టిలైజర్ దుకాణంలో నిర్వహణ సరిగా ఉన్నందున అభినందిస్తూ, చింతకుంట రేణుక ఫెర్టిలైజర్ షాప్‌లో సరైన రికార్డులు లేకుండా ఉన్నట్లు గుర్తించిన ఏఓ, దుకాణదారునికి 15 రోజుల నో సెల్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా యోగిత మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు మాత్రమే విక్రయించాలని,



అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని ఏఓ సూచించారు. అక్రమంగా ఎరువులు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి మార్కెట్ చైర్మన్ ఆర్థిక సాయం

చొప్పదండి ,మార్చి 10 ( ప్రజాజ్యోతి):
చొప్పదండి పట్టణ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన గుండేటి విజయ్ ఉపాధి నిమిత్తం హైదరాబాదులో డ్రైవింగ్ చేస్తుంటాడు. హైదరాబాదులో బస్సు



ఢీకొనడంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ ,వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లిలో ఆరోగ్య శిబిరం

సుల్తానాబాద్ మార్చి 10: (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో పద్మపాని సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. లింక్ వర్కర్




కాంపల్లి నరేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వైద్యాధికారి ఉదయ్ కుమార్ గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. మొత్తం 91 మందికి రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.
హెచ్ఐవి, ఎస్‌టీఐ, టీబీ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరగోని రమేష్, ఉపసర్పంచ్ బోగిరి నవీన్, ఏఎన్ఎంలు జమున, రాణి స్వరూప రాణి, పద్మపాని సొసైటీ సూపర్వైజర్ లక్ష్మణ్, లింక్ వర్కర్ కాంపల్లి సంపత్, నూనెటి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## జై సేవాలాల్ తండా లో గాలి కుంటి వ్యాధికి టీకాలు....

సర్పంచి భూక్య రజిత ఎల్లారెడ్డిపేట మార్చి 10 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని జై సేవాలాల్ తండా గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రోజున జాతీయ ఉచిత గాలి కుంటి వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ భూక్య రజిత ఉపసర్పంచి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ రేణుక, శ్రీనివాస్ ,ఎల్ ఎస్ ఏ లక్ష్మి, జెవిఓ కిషోర్ ,జీవో కనకయ్య మరియు రైతులు గణేష్ , భూక్య రామ్ రెడ్డి ,బాసింగ్ వార్డ్ మెంబర్ సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ టీకా ద్వారా పశువులకు గాలుకుంటి వ్యాధి సోకదని రైతులకు అవగాహన కల్పించారు.



# కలెక్టరేట్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక





**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి10:ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం ఐడీఓసీ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొని కార్యాలయ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగిస్తూ ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వర్తించాలని కోరారు ,ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

### ఎమ్మెల్యే జారేని కలిసిన

# ఏఎంసీ దోమ, ఐఎన్టీయుసీ కోటి



**సత్తుపల్లి మార్చి10(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట శాసనసభ్యుడు,జారే ఆదినారాయణను సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందించి, శాలవాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గం మంచిగా అభివృద్ధి చేస్తున్నారని, మున్సిపాలిటీ గెలుపు విషయంలో ఒక రికార్డు సృష్టించిందని, రాబోయే అసెంబ్లీలో కూడా గెలుపు అవకాశాలు మీకే ఉన్నాయని తెలియజేశారు. అభివృద్ధికి రాజీ పడటం లేదు కాబట్టి,ప్రజలు మళ్ళీ మిమ్మల్ని కోరుకుంటారని అభినందించారు. ఆయన వెంట మట్టా చెన్నారావు, డి ఎల్ ఆర్ ఇంచార్జ్ మురళీకృష్ణ, దీపక్ తదితరులు ఉన్నారు.

### బోయినపల్లి

# ఉమారాణి మృతికి ఎమ్మెల్యే సంతాపం



**సత్తుపల్లి మార్చి10(ప్రజా జ్యోతి)** పట్టణంలోని సిద్ధారం రోడ్డు లో గల బోయినపల్లి రవి కోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేసి,పదవి విరమణ చేసి ఉన్నారు. వారి సతీమణి ఉమారాణి అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతిచెందినారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. మనిషి పుట్టుక,మరణం సహజ అని మనమే ధైర్యంగా ఉండాలని వారి పిల్లలకు ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, తోట సుజలా రాణి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

### కొత్తూరును ఉత్తమ

# గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుటమే లక్ష్యం

– సర్పంచ్ అయినంపూడి, ఉప సర్పంచ్ గొర్ల మారి




**సత్తుపల్లి మార్చి10(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సహకారాలతో మండల పరిధిలోని కొత్తూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను, సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి మరియు వార్డు మెంబర్ల సహాయ,సహకారాలతో సోమవారం పాశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా వైకుంతదాము చెత్తాచెదారం పెరిగిపోయి ఉండటంతో, వాటిని పరిశుభ్రం చేయించారు. అదేవిధంగా ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు అనేకచోట్ల వాటర్ పైప్ లైన్ అవసరం ఉన్నది కాబట్టి, దాన్ని కూడా పూర్తి చేస్తామని, ప్రత్యేకంగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రతకు ప్రాధాన్య ఇస్తామని అన్నారు. పంచాయతీలోని ప్రతి వార్డు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ, సమస్యలేని కొత్తూరు పంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఏ సమస్యలు ఉన్నా పాలకు వర్గం దృష్టికి తీసుకొస్తే,ఖచ్చితంగా పరిష్కరిస్తామని,మాకు సాధ్యం కాకపోతే స్థానిక శాసన సభ్యురాలు దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు,ఎంపిఓ జోష్ణ,సెక్రెటరీ పద్మ,వార్డు సభ్యులు మేకల సతీష్ రెడ్డి, దేశి రెడ్డి సౌజన్య, కూరపాటి శ్యామల, ఇటుకల గోపి,తోగర్త రంగమ్మ, కోలికపోగు రాధా, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

### పేదవారికి మెరుగైన

# వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు




**కారేపల్లి, మార్చి 10, ప్రజా జ్యోతి :**ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమనిసింగరేణి మండల తాసిల్దార్ అనంతుల సురేష్,ఎంపీడీవో పి. శ్రీనివాసరావు,సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలనా–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మండల వైద్యధికారి డాక్టర్ గుగులోతు సురేష్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్,స్త్రీ వైద్య సేవలు, నేత్ర వైద్య సేవలు,పిల్లలు,ఎముకలు,దంత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.ఈ శిబిరంలో మొత్తం 332 మందికి వైద్య సేవలు అందించటం జరిగిందన్నారు. అలాగే రక్త పరీక్షలు 74 మందికి నిర్వహించామని,32 మందిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయటం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయన్నారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రేష్ఠ,డాక్టర్ రత్నమనోహర్,సూపెర్వైజర్ లు, నరసింహారావు,సూర్యం, జ్యోతి,సరస్వతి,విజయ తోపాటు పలువురు ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కారాదు

– జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి10 :ప్రజా జ్యోతి** జిల్లాలోని విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్తో కలిసి జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు, ఆర్సీవోలు, ఇతర అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా విద్యాసంస్థల్లో ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై పూర్తి బాధ్యత సంబంధిత ఆర్సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులదేనని అన్నారు, కలుషిత ఆహార ఘటనలపై కేవలం వంట తయారు చేసే వారిపై ,వార్డెన్లపై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత ఆర్సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా స్థాయి అధికారులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల మణుగూరులోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కలుషిత ఆహార ఘటన దురదృష్టకరమని కలెక్టర్ అన్నారు, ప్రాథమిక సమాచారం ప్రకారం కొందరు విద్యార్థినులు తమ తల్లిదండ్రులు ఇంటి నుండి తీసుకువచ్చిన బిర్యానీ, మాంసాహార పదార్థాలు తీసుకోవడంతో అస్వస్థతకు గురైనట్లు వెల్లడైంది. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఆహార భద్రత కమిటీ సభ్యులు ముందుగా వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన తరువాత మాత్రమే విద్యార్థులకు వడ్డించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యమైనది, పరిశుభ్రమైనది, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.

### పాల్వంచ టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్

# బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్






**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి10 :ప్రజా జ్యోతి** జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు . మంగళవారం పాల్వంచ పట్టణంలోని టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్, జూనియర్ కళాశాల బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి బోధన విధానం, అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ముఖ్యంగా ఐదో తరగతి విద్యార్థుల చదివే నైపుణ్యాన్ని పరీక్షించి వారి ప్రతిభను అభినందించారు. అనంతరం పాఠశాల మెస్, స్టోర్రూమ్, డైనింగ్ హాల్లను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను తనిఖీ చేశారు. మెస్ మానిటర్లుగా ఉన్న విద్యార్థులతో పాటు వంట సిబ్బందితో మాట్లాడి మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట సమయంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నందుకు వంట సిబ్బందిని అభినందించారు. పాఠశాల ప్రాంగణాన్ని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్ గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాల అమరికను ప్రశంసించారు. విద్యార్థుల చదువుకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయానికి పుస్తకాలను అందించేందుకు సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్ల తలుపుల మరమ్మత్తులు, డ్రైనేజీ అవుట్లెట్ సమస్య పరిష్కారం, డైనింగ్ హాల్లో విద్యార్థులకు అవసరమైన బెంచీల ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న పరిశుభ్రతను కలెక్టర్ అభినందించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైథిలి, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ రేట్ల పెంపుతో సామాన్య బతుకులు కుదేలు

– సామాన్య ప్రజలు గ్యాస్తో ఇబ్బంది పడుతున్నారు

– స్థిరంగా ఉన్న రేట్లను తగ్గించాల్సింది పోయి పెంచటం సరికాదు: వేల్పుల భాస్కర్



**సుజాత నగర్ ప్రజాజ్యోతి మార్చి 10 :** సుజాత నగర్ మండలం లో వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ వంట గ్యాస్ రేట్ల పెంచడం ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఇబ్బంది ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అన్నారు, స్థిరంగా ఉన్న రేట్లు తగ్గించాల్సింది పోయి పెంచడం సరికాదన్నారు, ఇప్పుడున్న పరిస్థితుల్లో పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవటమే కష్టంగా ఉన్న పరిస్థితుల్లో గ్యాస్ రేట్లను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు, పెరుగుతున్న నిత్యవసరాల ధరలు వలన ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వచ్చే ఆదాయం ఖర్చులతో పోలిస్తే అప్పులపాలవక తప్పడం లేదన్నారు, గ్యాస్ నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చేసి గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తేవాలని అలా తేవడం ద్వారా వాటి రేట్లు సగం ధరకే వస్తాయని అన్నారు, గ్యాస్ బండపై రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తామని చెప్పిందని ఆ సబ్సిడీ మెజార్టీ ప్రజలకు అందటం లేదని గ్యాస్ డీలర్లు సబ్సిడీపై కేవైసీ పై వినియోగదారులకు సరైన సమాచారం అందించడం లేదని పేర్కొన్నారు, పాలక ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెంచిన గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థి జీవన విధానాన్ని మార్చేది చదువే: ఏఎంసీ దోమ

– పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన ఏఎంసీ

– ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**సత్తుపల్లి మార్చి10(ప్రజా జ్యోతి)** పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడటంతో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా మండల పరిధిలోని కాకర్లపల్లి, గంగారం, తుంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం ప్యాడ్లు, పెన్నులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు చేతుల మీదుగా, విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మట్టా కుటుంబం గురించి తెలియని వారు ఉండరని, వారు ఒక రూపాయి సంపాదిస్తే 80 పైసలు ప్రజలకు ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందిస్తారని, ప్రజలు సంక్షేమంగా ఉండాలని ఉద్దేశంతోటి,ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా కార్యక్రమాలు అందించారని, పరీక్షల సమయంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం కూడా మంచి కార్యక్రమాన్ని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదివే జీవన విధానానికి దారి చూపుతోందని, విద్యార్థులు మంచిగా చదివి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఇప్పుడు కష్టపడితేనే జీవితాంతం సుఖంగా సంతోషంగా ఉండవచ్చని, విద్యార్థులందరూ మంచిగా పరీక్షలు రాసి, మంచి మార్కులతోపాస్ అవ్వాలని, భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలని, అందరికీ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం, శాసనసభ్యురాలు ఉన్నారని,ప్రతి ఒక్కరూ ఆలోచించి చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులు కూడా తమ కుమార్తె,కుమారుల పై ప్రత్యేక దృష్టి సారించి,వారు శ్రద్ధగా చదువుకునే విధంగా తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు, సర్పంచ్ కాకర్ల రేవతి, ఉప సర్పంచ్ బెజవాడ రాధా, మధుబాబు యూత్ సభ్యులు కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు,శ్రీనివాసరావు, కోటమర్తి జోహార్ లాల్,రాచ మల్ల నాగేంద్ర, మద్దిశెట్టి శ్రీనివాసరావు,పఠాన్ భాషా, పొదిలి నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



